నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
బుధవారం 29 మార్చి 2023



అదానీ, అంబానీల జీతగాడు మోడీ

ఎర్రజెండా సిగ్నల్‌కు ఇంజన్ ఆగాల్సిందే..

రంగారెడ్డి జిల్లాలో కొనసాగిన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర

కేంద్ర ప్రభుత్వం విధానాలను ప్రజలకు వివరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం రంగారెడ్డి జిల్లాలో పర్యటించింది. ఈ నెల 17న వరంగల్‌లో ప్రారంభమైన పోతినేని సుదర్శన్ ప్రాతినిధ్యం వహిస్తున్న యాత్ర రంగారెడ్డి జిల్లాలో కొనసాగింది. ముందుగా మంచాలలో ప్రవేశించి యాచారం, మాల్ మీదుగా ఇబ్రహీంపట్నం చేరుకుంది. మంచాల నుంచి ఇబ్రహీంపట్నం వరకు భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. ప్రతీగ్రామంలో యాత్రకు ఘన స్వాగతం పలికారు. టపాసులు పేల్చుతూ, నృత్యాలు చేస్తూ ఎంతో ఉత్సహ భరితంగా యాత్ర సాగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డ్యాన్స్ చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి, రంగారెడ్డి ప్రతినిధి

- డబుల్ ఇంజన్ కాదు త్రిబుల్ ఇంజన్ వచ్చినా ఎర్రజెండా ఆగదు
- శూద్రులు సంఘటితం కావాలి
- మతోన్మాదులను తరిమికొట్టాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్‌వెస్లీ
- బ్రిటీష్ బూట్లు నాకిన చరిత్ర బీజేపీ వారసులది..
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

నవతలెంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి, రంగారెడ్డి ప్రతినిధి

'ఎర్రజెండా సిగ్నల్‌కు ఏ ఇంజనైనా ఆగాల్సిందే. డబుల్ ఇంజన్ కాదు .. త్రిపుల్ ఇంజన్ వచ్చినా ఎర్రజెండా ఆగదు. మతోన్మాద శక్తుల బుల్డోజర్లు ఆపేశక్తి ఒక ఎర్రజెండాకు మాత్రమే ఉంది.' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూల్చేస్తున్న బీజేపీ మతోన్మాద శక్తుల ఆగడాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలను చైతన్య పరిచే దిశగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17తేదీన హన్మకొండలో ప్రారంభమైన జన చైతన్య యాత్ర మొదటి బృందం 13 రోజులుగా వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల మీదుగా మంగళవారం రంగారెడ్డి జిల్లాకు చేరింది. మొదట ఆరుట్ల గ్రామంలో ప్రారంభమై మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం, తుర్కయాంజాల్ వరకు సాగింది. ఈ యాత్రకు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆరుట్ల గ్రామంలో ఘన స్వాగతం పలికింది. మంచాల, జాపాల, రంగాపూర్, చీదేడ్, దాద్‌పల్లి, చింతపట్ల, నల్లవెల్లి, మాల్ మీదుగా యాచారం, ఇబ్రహీంపట్నం వరకు ఎర్రచొక్కాలు ధరించిన వేలాది మంది కార్యకర్తలతో సాగింది. జిల్లాలో యాత్ర ప్రారంభం నుంచి పార్టీ శ్రేణులు ఉత్సాహంతో వేలాది బైక్‌ల యాత్రతో ర్యాలీగా సాగాయి. రంగారెడ్డి జిల్లా ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. ఇబ్రహీంపట్నం మండలంలో బ్యాండు మేలాలు, డీజే సౌండ్‌లకు పార్టీ శ్రేణులు అడుగులు వేస్తూ సభా ప్రాంగణానికి చేరుకుంది. అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు





బి.సామెల్ అధ్యక్షతన సాగిన బహిరంగ సభలో తమ్మినేని వీరభద్రం, జన చైతన్య యాత్ర బృందం ప్రతినిధి పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, జాన్‌వెస్లీ, కోట రమేష్, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మరోమారు అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ఎర్రజెండా పని చేస్తుందన్నారు. తొమ్మిదేండ్ల పాలనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కులను బీజేపీ హరిసుందని చెప్పారు. సంక్షేమ, సామాజిక రంగాలను నీరుగార్చుతుందని విమర్శించారు. సామాజిక న్యాయానికి బీజేపీ గొడ్డలి పెట్టుగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం లౌకిక రాజ్యంలో అసమానతలు లేని రాజ్యాంగాన్ని చరిచి వేయడానికి కషాయ దళం కంకణం కట్టుకుందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక సిద్ధాంతమైన మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. మనుస్మృతీ అమలుతో కుల వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఉద్దేశమే ఆర్ఎస్ఎస్ వారసుల లక్ష్యమన్నారు. దేశ సంపదను కొద్ది మందికి మోడీ ప్రభుత్వం ధారదత్తం చేస్తుంటే.. చూస్తూ ఊరుకోవాలా? ప్రజలంతా ఐక్యమై పోరాటం చేయాల్సిన అవసరం ఎత్తైనా ఉందన్నారు. ఇందుకు బీజేపీ వ్యతిరేక శక్తులు, అభ్యుదయ వాదులు, ప్రగతిశీల శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. రైతులను కూలీలుగా మార్చే కుట్రలు బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ పారిశ్రామిక వేత్తలకు దేశ సందపను కట్టబెడుతోందని విమర్శించారు. మోడీ చాయ్ అమ్మే అలవాటుతో దేశానికి ప్రధాని అయిన తరువాత దేశ సంపదను అమ్మేస్తున్నాడని ఎద్దేవా చేశారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన శక్తులపై ఈడీ, సీబీఐ దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. తెలంగాణలో మోడీ, షాలు పాగ వేస్తూ అధికారంలోకి రావాలని పన్నాగాలు పన్నుతున్నారన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం తెస్తామని బీజేపీ నాయకులు ఊకదంపుడు మాటలు మాట్లాడుతున్నారని, కానీ త్రిపుల్ ఇంజన్ వచ్చినా ఎర్రజెండా అడ్డుకుంటుందని చెప్పారు. అందుకు మునుగోడే ఉదాహరణ అన్నారు. బీజేపీ ఆయుధంగా వాడుతున్న బుల్డోజర్లను ఢిల్లీలో అడ్డుకున్నది ఎర్రజెండనే కాదా అన్ని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ.. దేశంలో వివిధ పార్టీలకు చెప్పుకోవడానికి చరిత్ర ఉందని, బీజేపీకి ఏ రాజకీయ చరిత్ర ఉందని ప్రశ్నించారు. స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా బ్రిటీషోడికి బానిసగా పని చేసిన వారసత్వం కలిగిన వినాశకరమైన చరిత్ర తప్ప బీజేపీకి ఏం ఉందన్నారు. ఎజెండా లేని, రాజ్యాంగమే అవసరం లేని ఆర్ఎస్ఎస్ మతగ్రంథమైన మనుస్మృతిని అమలు చేయడమే బీజేపీ లక్ష్యమన్నారు. పేదోడి బుక్కెడు బువ్వ కోసం బీజేపీ ఎప్పుడైనా పోరాటం చేసిందా అని ప్రశ్నించారు. రైతులను సుభిక్షంగా ఉంచుతున్నామని చెబుతున్న బీజేపీ, వారికి ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. పావలా వడ్డీ రైతు రుణాలు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం జిల్లాలోని 122 బ్యాంకుల్లో ఏ ఒక్క రైతుకైనా రుణం ఇచ్చిందా అని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులను సంక్షోభంలోకి నెట్టుతుందని మండిపడ్డారు. కమ్యూనిస్టుల ఎన్నో పోరాటాల ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తీసుకు వస్తే, దానిని నీరుగార్చే ప్రయత్నంలో భాగంగా నిధులు తగ్గించిందన్నారు. అదానీ, అంబానికి దేశ ప్రధాని మోడీ పెద్ద జీతగాడిగా పని చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఆదానీకి కోల్‌మైన్ కోసం దేశ జాతీయ బ్యాంకుల నుంచి వేల కోట్ల అప్పులు ఇచ్చారన్నారు. దేశంలో కాంగ్రెస్ హాయాంలో రూ.77వేల కోట్ల అప్పు చేస్తే, మోడీ 9ఏండ్ల పాలనలో రూ.160కోట్లకు పెంచారన్నారు. ధరణి పోర్టల్‌తో పేదల భూములను రియల్ వ్యాపారులు చేతుల్లోకి మారుతున్నాయన్నారు. అందుకు జిల్లా కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్లకు ప్రమేయం ఉందన్నారు. కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నా లేకున్నా పేదల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీ.యాదయ్య, మధుసూదన్‌రెడ్డి, జగదీశ్, రాజు, శోభన్, కవిత, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ జంగయ్య, రాంచందర్, కె.జగన్, శ్యాంసుందర్, శ్రీనివాస్‌రెడ్డి, గొరెంకల నర్సింహ, ఆలంపల్లి నర్సింహ, మున్సిపల్ పార్టీ కార్యదర్శి ఎల్లేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు విజయమ్మ, తదితరులున్నారు.





కదం తొక్కిన ఎర్రదండు

- జన చైతన్య యాత్రకు ఘన స్వాగతం
- ఎర్రచొక్కా దళంతో ఎరుపెక్కిన రంగారెడ్డి
- కళాకారుల నృత్యాలు, డీజే పాటలతో సాగిన యాత్ర
- ఎర్రజెండా పాటకు పాదం కలిపిన తమ్మినేని
- కేంద్ర ప్రభుత్వ విధానాలను తూర్పార పట్టిన కళాకారులు
- కామ్రేడ్స్‌లో ఉత్సాహం నింపిన యాత్ర

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి, రంగారెడ్డి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో ఎర్రదండు కదం తొక్కింది. జనచైతన్య యాత్రకు సీపీఐ(ఎం) శ్రేణులు ఘనస్వాగతం పలికారు. వేలాది సంఖ్యలో ఎర్రచొక్కా దళం ర్యాలీతో జిల్లాను ఎరుపెక్కించింది. ఈ యాత్ర అధ్యాంతం కళాకారుల నృత్యాలు, డీజే పాటలతో ముందుకు సాగింది. ఊరురున యాత్ర బృందానికి ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. అమరులను స్మరిస్తూ యాత్ర బృందం అమరుల స్థూపం వద్ద అరుణ పతాకాలను ఎగుర వేస్తూ నివాళులర్పించారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని శపథం చేశారు. నల్లగొండ జిల్లా నుంచి రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి యాత్ర బృందం చేరుకోవడంతో స్థానిక సీపీఐ(ఎం) శ్రేణులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. అనంతరం ఆరుట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, జాన్‌వెస్లీ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బహిరంగ సభ అనంతరం ఈ యాత్ర వేలాది మంది బైక్



ర్యాలీతో మంచాల, జాపాల, రంగాపూర్, చీదేడ్, దాద్‌పల్లి, చింతపట్ల, నల్లవెల్లి, మాల్, యాచారం మీదుగా ఇబ్రహీంపట్నం చేరుకుంది. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది. మంచాల మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రావ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమలలు వేశారు. యాత్ర సందర్భంగా కమ్యూనిస్టు ఔనత్యాన్ని చాటే ఎర్రజెండా పాటకు కళాకారులు, మహిళలు, ప్రజలు, యాత్ర బృందంతో కలిసి తమ్మినేని స్టెప్పులేశారు. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తూర్పార పట్టుతూ కళాకారుల ఆటాపాటలతో ప్రజల్లో చైతన్యం నింపారు. యాత్రలో పాల్గొన్న కార్యకర్తలకు చీదేడ్, మాల్ గ్రామాల్లో మజ్జిగ, నిమ్మరసం అందించి బాసటగా నిలిచారు.









నేటి నుండి డబుల్ బెడ్రూం ఇండ్లకు దరఖాస్తులు

తహసీల్దార్ శ్రీధర్

నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీకి అర్హులైన వారు నేటి నుండి దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన మహిళలు మీ సేవలో లభించు దరఖాస్తు ఫారాలు పూర్తిచేసి ఆధార్ కార్డు, ఫోటో జతపరచి గ్రామపంచాయతీలో ఇవ్వాలని, మర్పల్లి మండల కేంద్రంతో పాటు మర్పల్లి తండాకు సంబంధించిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు మర్పల్లి గ్రామపంచాయతీలో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

31న మర్పల్లి తైబజార్ వేలంపాట

కార్యదర్శి లక్ష్మీ కాంత్



నవతెలంగాణ-మర్పల్లి

ఈ నెల 31న మర్పల్లి తై బజార్ వేలంపాట నిర్వహించడం జరుగు తుందని కార్యదర్శి లక్ష్మీ కాంత్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023, 24 సంవత్సరానికి గాను జిల్లా పంచాయతీరాజ్ అధికారుల ఆదేశానుసారం ఈ నెల31న గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేలంపాటలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు గ్రామపంచాయతీలో తమ పేర్లు ముందుగానే నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఎయిర్ పోర్ట్‌లో రూ.65 లక్షల విలువైన బంగారం పట్టివేత

నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ హైదరాబాద్‌లో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం దుబాయ్ నుంచి మంగళవారం తెల్లవారుజామున ఇద్దరు ప్రయాణికులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు వచ్చారు. వారిని కస్టమ్స్ అధికారులు అనుమానంతో తనిఖీ చేయగా రూ.65 లక్షల విలువైన 840 గ్రాములు బంగారం పట్టుబడింది. బంగారాన్ని స్వాధీనం చేసుకుని అధికారులు నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మర్పల్లిలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.20 లక్షల నిధులతో రోడ్డు పనులు చేపడుతుందని జిల్లా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఖాలీమోద్దీన్, వార్డు మెంబర్ సర్వేశ్వర్‌లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి ఆవరణ నుండి మోహన్ రెడ్డి స్కూల్ వరకు రూ. 20 లక్షలతో సీసీరోడ్డు పనులను అధికారులతో కలిసి వారు ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ రమేష్ బాబు, ఏఈ శ్రావణ్‌లు ఉన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తామనే బ్రోకర్లను నమ్మొద్దు

- బీఆర్ఎస్ తాండూరు పట్టణ అధ్యక్షులు నయీం అప్పు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తామని మాటలు చెప్పే బ్రోకర్లను నమ్మవద్దని తాండూరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు అప్పు నహీం మంగళవారం ఒక ప్ర కటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు తాండూరు రెవెన్యూ శాఖ తాండూరు పట్టణంలో 6 కేంద్రాల్లో డబుల్ బెడ్రూం ఇళ్ల దరఖాస్తును సేకరిస్తోందని తెలిపారు. కొంతమంది వ్యక్తులు దరఖాస్తును సమర్పించి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పిస్తామని డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిపారు. తాండూరు పట్టణ ప్రజలు ఇలాంటి బ్రోకర్లను నమ్మవద్దని, ఇలాంటి మోసాలకు గురికావద్దని తెలిపారు. ఎవరైనా దరఖాస్తు కోసం లేదా డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించడం కోసం డబ్బు డిమాండ్ చేస్తే ఈ నంబర్‌కు 9985807124 సంప్రదించాలని తెలిపారు.

ఎర్రవల్లిలో ఎస్సీ మహిళా రైతులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని ఎర్రవల్లిలో ఎస్సీ మహిళా రైతులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. వికారాబాద్ మండలం ఎర్రవల్లిలో ఔత్సాహిక చేమ, దుంప, మోరంగడ్డ రైతులకు మంగళవారం అవగాహనాసదస్సును శిక్షణా కార్యక్రమం దుంప విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎస్సీసబ్‌ప్లాన్ కిందమహిళ సాధికారతకు దుంప పంటల విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీలో ఎస్సీ మహిళ రైతులకు, రాష్ట్ర ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ, ఉద్యానవన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, రైతులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలో చేమగడ్డ (కాలోకేసియా) మొరంగడ్డ (స్వీట్ పొటాటో) పురోగమనంలో ఉన్నదన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, ఉద్యాన అధికారులు, యు.కమల, వైజయంతి, అర్చన, హెచ్‌ఈఓ నర్సింహారెడ్డి, కూరగాయ పరిశోధన స్థానం, రాజేంద్రనగర్, ఇతర ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు అన్నదానం'




నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని పిల్లోని గూడ బీఆర్ఎస్ అధ్యక్షులు జుర్కి రమేష్‌పటేల్ మంగళవారం వారి నాన్న జుర్కి లక్ష్మీనారాయణ వర్ధం తి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లోనిగూడ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు తన భార్య సంకీర్తనతో కలిసి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తన తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. కార్యక్రమంలో టీచర్లు రుక్మయ్య, ఆ నంద్‌కుమార్, జుర్కిసాత్విక, జుర్కిసాయి వర్ష, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాగవర్ధన్‌కు లెజెండ్ అవార్డు

నవతెలంగాణ-పరిగి

క్రాంతి జ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన జాతీయ ఉగాది లెజెండ్ అవార్డ్‌కు యువనాయకులు నాగవర్ధన్ చేసిన సామాజిక సేవలను గుర్తించి లెజెండ్ అవార్డుకు ఎంపిక చేశారు. మంగళవారం వరంగల్ జిల్లా పరకాలలో క్రాంతి జ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రజిని రుద్రమ ఈ అవార్డును పంపిణీ చేశారు. నాగవర్ధన్ మాట్లాడుతూ జిల్లా నుండి సామాజిక సేవకునిగా గుర్తిస్తూ అవార్డు ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు మరిన్నీ సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.



ప్రతీ జిల్లాలో వైద్యకళాశాల ఏర్పాటు





- మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ప్రతీ జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి హరీష్‌రావు అన్నారు. ప్రస్తుతం మంజూరైన 9 నూతన వైద్య కళాశాల నిర్మాణం పనులపై జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ పనుల పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి హరీష్ రావు, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, వైద్య ఆరోగ్యశాఖ సెక్రటరీ రిజ్విలతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా మంజూరైన వైద్య కళాశాలలు ఈ విద్యా సంవత్సరం నుండి తరగతులను నిర్వహించుకునే విధంగా జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. జూలై నుండి ప్రారంభమయ్యే తరగతులకు అనుగుణంగా నిరాణపు పనులకు సమిష్టిగా కృషి చేసి ప్రారంభిస్తే జిల్లాకు పేరు, ప్రతిష్ట వస్తుందన్నారు. ప్రతిరోజూ నిర్వహించే పనుల పరిశీలనకు ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని ప్రతీ వారం జిల్లా కలెక్టర్లు చేపట్టిన పనులను పరిశీలిస్తూ ఉండాలని మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వైద్య కళాశాల పనులను జాతీయ వైద్య కమిషన్ పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తుందన్నారు. వైద్య కళాశాలలో అవసరమైన స్టాఫ్ నియామక ప్రక్రియ నెలన్నర కాలంలో పూర్తి చేస్తామన్నారు. జూలై నుంచి మొదటి విడత అడ్మిషన్స్ ప్రారంభం అయ్యే నేపథ్యంలో, వైద్య కళాశాలలను సన్నద్ధం చేసి ఎన్ఎంసి నుంచి అనుమతి సాధించాలని ఆయన తెలిపారు. వైద్య కళాశాలలో చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా 60 మంది మహిళలు, 40 మంది పురుషులకు సరిపడే విధంగా అన్ని సౌకర్యాలతో హాస్టల్ భవనాలను సమకూర్చాలన్నారు. కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ తరగతి గదుల పనులు పురోగతిలో ఉన్నాయని, ఏప్రిల్ 15 వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ నిర్మాణపు పనులను అలాగే వసతి గృహానికి అవసరమైన భవనాలను పరిశీలించామని కలెక్టర్ సహకారంతో సకాలంలో పనులు పూర్తి చేస్తామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా. పాల్వాన్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి, టీఎస్ఎంఎస్ఐడీసీ ఈఈశ్రీనివాసులు, డీఈలు రవీందర్, లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బుద్వేల్‌లో గుప్త నిధుల కోసం తవ్వకాలు

- 9 మందిని అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

బుద్వేల్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన ఇంట్లో గుప్తనిధుల తవ్వకాలు తీవ్ర కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుద్వేల్‌లోని ఇంద్రా నిలయంలో ఉంటున్న వినోద్ మహేష్ అనే వ్యక్తులు కొంతకాలంగా ఇంట్లో తవ్వకాలు చేస్తున్నారు. ఇంటి పక్కనే అతి పురాతనం శ్రీరాజుల కాలం నాటి కోట ఉండడం దాని కింద గుప్త నిధులు ఉన్నాయని తవ్వకాలు చేస్తున్నారు. అయితే స్థానికులకు ఎలాంటి అనుమానమూ రాకుండా ఇంటి చుట్టూ టెంటు, కవర్ కప్పి ఉంచారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 3 కార్లలో వచ్చిన 9 మంది వ్యక్తులు తవ్వకాలు చేస్తున్నారు. పక్కనే ఉన్న ఇంట్లో శబ్దాలు రావడంతో స్థానికులు ఎస్ఓటి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు తవ్వకాలు జరుపుతున్న 9 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 3 కార్లు, 16 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. 9 మందిని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తా



- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ కూడా హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సమస్యల మీద లక్ష్మి గూడా హౌసింగ్ బోర్డ్ కాలనీలో కార్పొరేటర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు స్థానికులు ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. ముఖ్యంగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజ్, సీసీరోడ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఓపెన్ నాలపై స్లాబ్‌ను వేయడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. డివిజన్‌లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన స్పష్టంచేశారు. డివిజన్ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే సమస్యల పరిష్కారానికి తక్షణంకృషి చేస్తానని ఆయన స్పష్టంచేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జనార్ధన్, పాండు, శివ, దామోదర్, సుబ్బారెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి



- ఎల్మకన్నా సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్

నవతెలంగాణ-తాండూరు రూరల్

రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఎల్మకన్నా పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు మంగళవారం సంఘం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. చైర్మన్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ..రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించినట్లయితే వడ్డీ మాఫీతో పాటు రైతులకు అధిక మొత్తంలో లోన్‌పొందే వెసులుబాటు లభిస్తుందన్నారు. జిల్లాలో ఈ సంఘం రికవరీ, చెల్లింపుల్లో మూడవ స్థానం లో ఉందని దానిని మరింత మెరుగుపరిచి మొదటి స్థానానికి తీసుకుపోదామన్నారు అందుకోసం ఖాతాదారులు సహకరించాలన్నారు. రైతులకు ఉల్లిగడ్డ నిల్వ చేసుకునేందుకు గోదాములు కావాలని సభ్యులంతా తమ దృష్టికి తీసుకు వచ్చారని తీర్మానించిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎకరాకు ఇచ్చే లోన్ల పరిమితిని పెంచాలని విన్నవించారని విషయాన్నిపై అధికారులకు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నరసింహారెడ్డి సీఈఓ శ్రీనివాస్, డైరెక్టర్‌లు, రాఘవేందర్, అనంతయ్య గౌడ్సురేందర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, ఫన్నీభాయ్. బిచ్చప్ప, పెండే నర్సింలు, వెంకట్‌రాంరెడ్డి, పార్వతమ్మ, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం




నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్‌లోని దూబే కాలనీలోని అభినవ్ బ్యాంక్వెట్ హాల్లో మంగళవారం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయసమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్ పర్సన్ రాగం సుజాత యాదవ్ హాజరై వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. డివిజన్‌లతో పోలిస్తే శేరిలింగంపల్లి డివిజన్‌కు అత్యధికంగ రూ.317.57 కోట్ల పై చిలుకు ప్రభుత్వం తరుపున ఖర్చు పెట్టి అభివృద్ధి పథంలో ఉంచామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశంగౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్స్, బస్తీఅధ్యక్షులు, బూత్ కమిటీ మెంబర్స్, బీఆర్ఎస్ ఉద్యమ నాయకులు, మహిళా నాయకులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘకాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-పరిగి

పరిగి మండల పరిధిలోని కాళ్లాపూర్ పరిధిలోని లొంక హనుమాన్ దేవాలయం దగ్గర రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య నిధుల నుండి రూ.10 లక్షల సీసీరోడ్డు పనులను డీసీసీ ఉపాధ్యక్షులు లాల్‌కృష్ణ ప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, జాఫర్‌పల్లి సర్పంచ్ అనితాయాదయ్యతో కలిసి మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం లొంక ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పరిగి మండలాధ్యక్షుడు పరశురాంరెడ్డి, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ జరుపల శ్రీనివాస్ పవర్, కాంగ్రెస్ నాయ కుడు చిన్న నరసింహులు, ఆనేం ఆంజనేయులు, మాధ వరెడ్డి, రాజ పుల్లారెడ్డి, కుడుముల వెంకటేష్, జంగయ్య, సైదుపల్లి బాబయ్య, భాగన్న, మహేష్, శ్రీకాంత్, వీరన్న పంతులు, కాళ్లాపూర్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



బీమా డబ్బుల కోసం తండ్రిని చంపిన కొడుకు

- నడిరోడ్డుపై హత్య
- ఆపై రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ
- డబ్బుల కోసం హై డ్రామా
- కేసును ఛేదించిన పోలీసులు



నవతెలంగాణ-కొడంగల్

మనుషుల్లో మానవత్వం మంటగలు స్తుంది బంధాలన్నీ ఆర్థిక బంధాలుగానే మారుతున్నాయి. బీమా డబ్బులు కాజేసేందుకు ఓ కిరాతకుడు దారుణానికి ఒడిగట్టాడు. పెంచిపెద్ద చేసిన కన్న తండ్రిని బీమా డబ్బులు వస్తాయని దురుద్దేశంతో హత్య చేశాడు ఓ కసాయి కొడుకు. సమాజం తలదించుకోవలసిన ఘటన ఇది. పక్కా ప్రణాళిక ప్రకారం తన అన్న దగ్గరకు వెళ్దామని చెప్పి నమ్మించి బైక్‌పై తీసుకెళ్లి రోడ్డు పక్కకు తీసుకువెళ్లి తల వెనుక భాగాన బండరాయితో కొట్టి చంపి రోడ్డుపై వేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నించాడు. తొలుత ప్రమాదమని భావించిన పోలీసులు తీరా ఘటనా స్థలాన్ని పరిశీలించాక ఇది ముమ్మాటికి హత్యేనన్న నిర్ధారణకు వచ్చారు. కొడుకుపై అనుమానంతో పోలీసులు విచారించగా అసలు విషయం బయటకు వచ్చింది. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఇదంతా చేసినట్లు కుమారుడే అంగీకరించాడు. డబ్బు కోసం ఎంతవరకు తెగిస్తున్నారో ... బంధాలు... బంధుత్వాలను మరిచి ప్రవర్తిస్తున్నారో... ఇలాంటి ఘటనలు చూ స్తుంటే ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మ కూడదు అర్థం కాని పరిస్థితి. ఈ ఘటన కొడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామ శివారులో జరిగింది. ఎస్సై రవి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బోంరాస్‌పేట్ మండలం బిక్యానాయక్ తండాకు చెందిన రాథోడ్ ధన్ సింగ్ నాయ క్ (68) ఇన్సూరెన్స్ చేయడంతో కొడుకు శ్రీనివాస్ (37) ఇన్సూరెన్స్ డబ్బులపై ఆశతో మంగళవారం ఉదయం 5 గంటలకు హత్య చేసినట్టు తెలిపారు. మృతుడి రెండవ కుమారుడు రవినాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య చేసిన శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

పేదల స్థలాల్లో క్రీడా ప్రాంగణం రద్దు చేయాలి

- బీఎస్పీ డిమాండ్



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని వీర్లపల్లిలో పేదల భూముల్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటును రెవెన్యూ అధికారులు వెంటనే విరమించుకోవాలని బీఎస్పీ మండలాధ్యక్షుడు పర్వేద శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం వీర్లపల్లిలో బీఎస్పీ మండలాధ్యక్షుడు పర్వేద శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్‌లు బాధితులతో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కులవృత్తులు చేసుకునే చాకలి, మంగలి, తలారి వారికి అప్పట్లో గడ్డి కల్లాలు, పశువుల పాకల కోసం కేటాయించిన భూమి అని వారు తెలిపారు. నిరక్షరాస్యులైన వారు కబ్జాలో ఉన్నారు కానీ వారికి ఎలాంటి కాగితాలూ లేనందువల్ల రెవెన్యూ అధికారులు ఆ స్థలాల్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు గుర్తించడంతో బాధితులకు ఇంటి స్థలాలు కూడా లేవని ఆ స్థలాల్లోనే ఇండ్లు నిర్మించుకునేందుకు అవకాశం ఉందని ఉన్న స్థలాలు ప్రభుత్వం గుంజుకుంటే పేదల బతుకులు రోడ్డున పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాతల తరాల నుంచి ఆ స్థలాలపైనే ఎన్నో ఆశలు పెట్టుకున్న వారికి అదే స్థలంలో ఇంటి స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయాలని క్రీడా ప్రాంగణం కోసం మరో స్థలాన్ని ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు సూచించిన భూమిలో క్రీడా ప్రాంగణం రెవెన్యూ అధికారులు గుర్తించిన 20 గుంటల భూమిలో గ్రామానికి చెందిన పేదలు కబ్జాలో ఉన్నారని మరో స్థలాన్ని ఎంపిక చేస్తే అక్కడ క్రీడా ప్రాంగణం నిర్మిస్తామని సర్పంచ్ సుధాకర్ రెడ్డి తెలిపారు.

స్థానికుల సహకారంతో నాలా పనులు పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

దుర్గా నగర్ చౌరస్తా నుంచి మైలార్దేవపల్లి పల్లె చెరువు వరకు నిర్వహిస్తున్న నాలా పనులు సకాలంలో పూర్తి చేయడానికి స్థానికులు సహకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన నాలా పనులను పర్యవేక్షించారు. అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక ఏండ్లుగా దుర్గానగర్‌లో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఇటీవల దుర్గానగర్ చౌరస్తా నుంచి పల్లె చెరువు వరకు రూ.12 కోట్లతో నాలా నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే రూ.3 కోట్లతో నాలా పనులు కొంతవరకు పూర్తయ్యాయని, పనులు పూర్తికావడానికి స్థానికుల సహకారం కచ్చితంగా అవసరమన్నారు. దశాబ్ద కాలంగా స్థానిక ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఈ సమస్య పరిష్కారానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు దత్తు, కిరణ్ స్థానికనాయకులు దేవదాస్ గౌడ్, ప్రేమ్‌గౌడ్, రఘు, ఈశ్వర్ తదితరులున్నారు

చెల్లాపూర్‌లో 'హాత్ సే హాత్ జోడో' యాత్ర



నవతెలంగాణ-కొడంగల్

మండల పరిధిలోని చెల్లాపూర్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల అధ్యక్షులు వెంకట్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం 'హాత్ సే హాత్ జోడో' యాత్ర ఇంటి ఇంటికి కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ నిరుద్యోగులకు ఉద్యోగులు ధరణి పోర్టల్ రద్దు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రాములు, మాజీ సర్పంచ్ శరణయ్య, ఎంపీటీసీ మంజుల దస్తప్ప, సర్పంచ్ రెడ్యానాయక్, భీంరెడ్డి, కోటం రాములు, వీరన్న, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దాసరి రాజప్ప, ఉపాధ్యక్షుడు కే.శ్యామప్ప, అల్లపురాం రమేష్, ఎన్. శేఖర్ వార్డ్‌మెంబర్ సుంకరి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు ఎం.రాఘవేందర్, వాలిగేరి మహిపాల్, కూర్మని కృష్ణ, చింతకాయల మహిపాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో మొదటి స్థానంలో మండలం ఉండాలి



- ఎంపీపీ కాలే భవాని

నవతెలంగాణ-నవాబుపేట్

కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడంతో మంచి ఫలితాలు సాధించవచ్చు అని ఎంపీపీ కాలనీ భవాని మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఆర్‌ఆర్ ఫౌండేషన్ సహకారంతో చదువుతున్న విద్యార్థులందరికీ పరీక్షా పాడ్స్ ఎంపీపీ కాలే భవాని, ప్రిన్సిపాల్ సత్య సిద్ధాంతిని పంపిణీ చేశారు. ఎంపీపీ కాలే భవాని మాట్లాడుతూ..విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ అందించిన ఎంపీ రంజిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పూర్తిస్థాయిలో విద్యార్థులకు సమకూరు ప్రత్యేకతరగతుల నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సాధిస్తున్నారని తెలిపారు. కార్య క్రమంలో రామ్ రెడ్డి, నాగిరెడ్డ, పద్మా నాగిరెడ్డి, బలవంత రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కళాశాల ప్రిన్సిపల్ సత్య, విద్యా ర్థిని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

'అర్హులైనవారు డబుల్ బెడ్రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలి'



నవతెలంగాణ-పరిగి

అర్హులైన ప్రతి ఒక్కరూ డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్రూం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇల్లులేని పేద కుటుంబాలకు డబుల్ బెడ్రూం పథకం ద్వారా ఇండ్లు ఇవ్వాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం తీసుకువచ్చారని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులో ఏర్పాటు చేసిన కౌంటర్‌ల దగ్గర వార్డ్ ఆఫీసర్లకు దరఖాస్తు ఫారంలో అందజేయాలని సూచించారు. ఈ నెల 28వ తేదీ నుండి 3 ఏప్రిల్ వరకు దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, కౌన్సిలర్లు ఎదుర క్రిష్ణ, రవి, రవీంద్ర, నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఆంజనేయులు,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





జన చైతన్య యాత్రకు బ్రహ్మారథం

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం అసలు రంగు ప్రజలకు వివరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. ఈ నెల 17న వరంగల్‌లో ప్రారంభమైన పోతినేని సుదర్శన్ బృందం యాత్ర మంగళవారం రంగారెడ్డి జిల్లాలో పర్యటించింది. మంచాలలో ప్రవేశించి యాచారం, మాల్ మీదుగా ఇబ్రహీంపట్నం చేరుకుంది. మంచాల నుంచి ఇబ్రహీంపట్నం వరకు భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. ప్రతీగ్రామంలో యాత్రకు ఘన స్వాగతం పలికారు. టపాసులు పేల్చుతూ, నృత్యాలు చేస్తూ ఎంతో ఉత్సహ భరితంగా యాత్ర సాగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డ్యాన్స్ చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు.

జన చైతన్య యాత్ర దృశ్య మాలిక.









































సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రతో ఎరుపెక్కిన సాగర్ హైవే

- నల్లవెల్లిలో హారతితో మహిళా కామ్రేడ్ల స్వాగతం
- బైక్ ర్యాలీకి ఘన స్వాగతం
- మాల్ కేంద్రంలో మజ్జిగ సరఫరా
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నాగలితో బైకును నడిపిన తమ్మినేని వీరభద్రం
- ఎర్రటి ఎండను లెక్క చేయకుండా బైక్ ర్యాలీలో పాల్గొన్న కామ్రేడ్లు



నవతెలంగాణ-యాచారం

బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టడానికి సీపీఐ(ఎం) చేపట్టిన ప్రజా చైతన్య యాత్రకు యాచారం మండలంలో ఘన స్వాగతం లభించింది. మండల పరిధిలోని నల్లవెల్లిలో పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహతో పాటు మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహిళా కామ్రేడ్లు హారతితో జన చైతన్య యాత్ర బృందానికి స్వాగతం పలికారు. అనంతరం నల్లవెల్లిలో పార్టీ జెండాను పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. అక్కడి నుంచి మాల్ కేంద్రం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు పోతినేని సుదర్శన్ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. గ్రామానికి చెందిన కొంతమంది కామ్రేడ్లు మాల్ దగ్గర బైక్ ర్యాలీలో పాల్గొన్న వారికి మజ్జిగను సరఫరా చేశారు. మాల్ కేంద్రం నుంచి నాగార్జున సాగర్ రోడ్డు మీదుగా యాచారంకు ఎర్రదండు కదిలింది. డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత యాచారం సెంటర్‌లో ఎర్రజెండాలతో బైకు ర్యాలీ నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర రథసారథి నాగలితో ఉన్న బైకును నడిపి పార్టీ శ్రేణులు ఉత్సహ పరిచారు. యాచారం నుంచి యాత్ర ఇబ్రహీంపట్నంకు వెళ్లింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, మల్లు స్వరాజ్యం, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, పగడాల యాదయ్య, మండల కమిటీ సభ్యులు పి.అంజయ్య, తావునాయక్, ఆలంపల్లి జంగయ్య, చందునాయక్, అమీర్పేట మల్లేష్, లాజర్, పిరాటి వెంకటయ్య, సర్పంచులు మండల బాషయ్య, దంతుక పెద్దయ్య, ఉప సర్పంచ్ కావాలి జగన్, మస్కు అరుణమ్మ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు విప్లవ కుమార్ పాల్గొన్నారు.





సహకార సంఘాల రైతు శ్రేయస్సుకే పనిచేస్తాయి



- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-తుర్కయాంజల్

సహకార సంఘాల రైతు శ్రేయస్సుకే పని చేస్తాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయాంజల్ సహకార సంఘ అధ్యక్షులు కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షత సంఘ కోహెడలోని గోదాంలో సంఘం 48వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ బి.మనోహర్‌రెడ్డి హాజరై మాట్లాడారు.. రూ.450 కోట్లు కోహెడ పండ్ల మార్కెట్‌కు, రూ.3 కోట్లు సహకార సంఘం గోదాంకు కేటాయించినట్టు తెలిపారు. మంత్రి సహకారంతో 5 ఎకరాల భూమి కేటాయించామన్నారు. శీతల గిడ్డంగి నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. యాంజల్ సహకార సంఘంలో రూ. మూడు వందల కోట్ల టర్నోవర్ జరగడం అభినందనీయం అన్నారు. ఈ సమావేశంలో సీఈఓ ఆర్.శ్రీనివాస్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు, సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మ రెడ్డి, సంఘం వైస్ ఛైర్మన్ కొత్త రాంరెడ్డి, సంఘ డైరెక్టర్లు చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, కుతాడి నర్సింగ్‌రావు, చాపల యాదగిరి, కోంద్రు స్వప్నశ్రీనివాస్, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, సంఘం సీఈఓ వై.రాందాస్, సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంచలేని ట్రాన్స్‌ఫార్మర్లు ఉండకూడదు

- మే 15 లోపు జిల్లాలోని 16 చెక్కు డ్యాంలు పూర్తి కావాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

గ్రామాల్లో కంచలేని ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తించి కంచెలతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం పల్లె ప్రగతి, విద్యుత్తు, మిషన్ భగీరథ, మన ఊరు మన బడి, సీసీరోడ్లు, జాతీయ ఉపాధి హామీకింద చేపడుతున్న పనుల పురోగతిపై ఎంపీడీవోలు, ఎంపీపీలు, ఏపీవోలతో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు ప్రమాదాలు నివారించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో చేపట్టే 16 చెక్ డ్యాం పనులు మే 15 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఇంటింటికీ భగీరథ నీరు అందేలా చూడాలన్నారు. 'మన ఊరు-మనబడి' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నింటినీ ఎంపీడీవోలు ప్రత్యేకమైన బాధ్యత తీసుకొని ఏప్రిల్ మాసాంతం లోపు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ఆస్తి పన్ను వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీపీఓ తరుణ్‌కుమార్, జడ్పీ సీఈవో జానకిరెడ్డి, డీఈవో రేణుకాదేవి, మిషన్ భగీరథ ఈఈ బాబు శ్రీనివాస్, ఎస్పీడీసీఎల్ ఎస్ఇ దేవరాజు, అడిషనల్ డీఆర్డీఓ స్టీవెన్ నీల్ పాల్గొన్నారు.



విద్యార్థులు బాగా చదువుకోవాలి

● జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితరెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్ టెక్నో స్కూల్ యజమాని రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఆవరణలో పాఠశాల 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా విజేందర్



నవతెలంగాణ-ఆమనగల్

సోషల్ మీడియా బీఆర్ఎస్ మండల కన్వీనర్‌గా కొప్పు విజేందర్ ఎంపికయ్యాడు. కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామానికి చెందిన కొప్పు విజేందర్‌ను సోషల్ మీడియా మండల కన్వీనర్ గా ఎంపిక చేస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, ఉపాధ్యక్షులు పరమేష్, వెంకటయ్య, జంతుక కిరణ్, జంగయ్య, తానయ్య, రవి, భీమయ్య, అల్లాజీ, గిరి తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీతో కదం తొక్కిన ఎర్రదండు

● మంచాలలో జన చైతన్య యాత్ర
● నియోజకవర్గం ఇన్‌చార్జి పగడాల యాదయ్య అధ్వర్యంలో కొనసాగిన యాత్ర
● ఎరుపుమయంగా ఆరుట్ల గ్రామం
● అడుగడుగునా యాత్ర బృందానికి ఘన స్వాగతం
● బీజేపీపై విరుచుక పడిన సీపీఐ(ఎం) నేతలుపార్టీ కార్యకర్తలు, నాయకుల్లో నూతన ఉత్తేజం







నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆరుట్ల, మంచాల, జపాల, రంగాపూర్, చీదేడ్ గ్రామాల్లో సీపీఐ(ఎం) నియోజకవర్గ ఇన్‌చార్జి పగడాల యాదయ్య ఆధ్వర్యంలో మంగళవారం సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర కొనసాగింది. నల్లగొండ నుంచి మొదట ఆరుట్లకు చేరుకున్న జన చైతన్య యాత్రకు పార్టీ మంచాల మండల శ్రేణులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీగా యాత్రకు చేరుకోవడంతో ఆరుట్ల గ్రామం ఎరుపుమయంగా మారింది. గ్రామంలో మొదట ర్యాలీగా తిరిగి సభ ప్రాంగణానికి వెళ్లి, ఆ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతరేక విధానాలు వివరించారు. అనంతరం ఆ యాత్ర మంచాల మండలానికి చేరుకుని పోతినేని సుదర్శన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తరువాత జపాల్ గ్రామానికి చేరుకోగా సర్పంచ్ సయ్యద్ నహీధ్ రావుఫ్ యాత్ర బృందానికి ఘనంగా సన్మానించారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం నాయకులు యాత్ర బృందాన్ని సన్మానించారు.ఆ తరువాత రంగాపూర్, చీదేడ్ గ్రామాల మీదుగా యాచారం మండలానికి చేరుకుంది. ముఖ్యంగా యాత్ర నాయకులకు గ్రామగ్రామానా ఘన స్వాగతం పలికారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక శక్తులతో పొత్తులు పెట్టుకోవడం జరుగుతుందని యాత్ర బృందం తెలిపింది. 'జన చైతన్య యాత్ర నిర్వహించడంతో సీపీఐ(ఎం) కార్యకర్తలలో, నాయకుల్లో నూతన ఉత్సాహం పెరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి, జిల్లా కార్యదర్శి కాడి గల్ల భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నియోజకవర్గం ఇన్‌చార్జి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామేల్, బి. మధుసూదన్‌రెడ్డి, డి. జగదీష్, రాజు, కవిత మండల కార్యదర్శి నాగిల్ల శ్యాంసుందర్,జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, రావుల జంగయ్య, డి.రాంచందర్, ఎ.నర్సింహ, నర్సింహ, పి.అంజయ్య, ప్రకాష్ కారత్, జీ.నర్సింహ,కె. జగన్, మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్‌నాయక్, మండల కమిటీ సభ్యులు పి. గోపాల్, ఎం.బుగ్గ రాములు,డాక్టర్ కొండి గారి బుచ్చయ్య, సిలీవేరు రాజు, ఆర్.స్వామి, పి.కృష్ణ, ఎ.లెనిన్, వై.పాండు, హాఫిజ్ పాషా, ఎండీ పయాస్ పాషా, ఆవుల యాదయ్య, కె.జంగయ్య, పి.వెంకటేష్ సర్పంచ్‌లు బైరిక రమాకాంత్ రెడ్డి, డబ్బికార్ మమత అజయ్ బాస్, ఎంపీటీసీ లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య
● సంకటోనిపల్లిలో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ



నవతెలంగాణ-ఆమనగల్

ప్రతి ఒక్కరూ తమ ఇండ్లతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య అన్నారు. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పరిశుభ్రత నిర్వాహణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్యాంసుందర్‌తో పాటు స్థానిక కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిని పరిశుభ్రంగా ఉండడంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తమ ఇండ్లలో ఉండే తడి,పొడి చెత్తను వేరు చేసి నిత్యం మున్సిపాలిటీకి చెందిన ఆటోలో వేయాలన్నారు. ఆరుబయట మల మూత్ర విసర్జనను అరికట్టి మరుగు దొడ్లు, పబ్లిక్ టాయిలెట్‌లను వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత పాటిస్తామని పేర్కొంటూ మహిళతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు

● బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు బైరు జగన్ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులుగా బైరు జగన్మోహన్ రెడ్డిని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మూడు రోజుల క్రితం ప్రకటించడం విధితమే. మంగళవారం ఈ సందర్భంగా బైరు జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 1998 సంవత్సరములో గవర్నమెంట్ టీచర్‌గా తాను విధులు నిర్వహించినట్టు తెలిపారు. తరువాత అమెరికా దేశానికి వెళ్లి, సాఫ్ట్‌వెర్ ఇంజినీర్‌గా సత్యం కంప్యూటర్స్, హెచ్‌సీఎల్ కంపెనీ, ఫోర్డ్ కార్స్, న్యూయార్క్ గవర్నర్ ఆఫీస్, ఐక్యరాజ్య సమితి యూఎన్‌వోలో విధులు నిర్వహించనట్టు గుర్తు చేశారు. అమెరికాలో కూడా తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేస్తామని ఆయన జ్ఞాపకాలను పంచుకున్నట్టు వెల్లడించారు.అయితే పులిమామిడి, నేదునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్య అభ్యసించి, గవర్నమెంట్ సిటీ కాలేజీలో చదివి మొదటి నుంచి ఆదర్శ భావాలతో మిత్రుల సహకారంతో, తన ఊరు జైత్వారం గ్రామ ప్రజల ప్రోత్సహంతో ముందుకు సాగుతున్నట్టు వివరించారు. ఓఆర్ఎస్ఎల్ కంపెనీలో మేనేజర్‌గా చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్ఎం (క్రిమినల్ లా) సైబర్‌లా చేసి క్రిమినల్ లాయర్‌గా విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులుగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనకు పదవి బాధ్యతలు అప్పగించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ నాయకులకు ,జైత్వారం గ్రామ నాయకులు తన అభివృద్ధి సహయ సహకారాలు అందజేస్తునందుకు అభినందనలు తెలిపారు.

కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వెలుగు

● జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వెలగు అన్ని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండల్ దాసర్లపల్లితండాలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో పరీక్షలు చేసిన అనంతరం అవసరమైన వారికి కంటి అద్దాలు అందిస్తుందన్నారు.ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ప్రభుత్వమే ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ ఇందిరా దేవేందర్, మాజీ యువజన విభాగం అధ్యక్షులు పోలేమోని అశోక్, బీఆర్ఎస్ నియోజకవర్గం యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

● ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మండల పరిధిలోని ఆలంఖాన్ గూడా అనుబంధ గ్రామం చిన్నారెడ్డిగూడ లోని రామమందిరం, హనుమాన్ ఆలయం చుట్టూ భక్తుల సౌకర్యార్థం తన సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్టు ఎంపీపీ ధర్మన్నగారి గోవర్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దేవాలయం చుట్టు పక్కల మట్టి ఉండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తన దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు. గ్రామంలోని ప్రజలు, భక్తులను దృష్టిలో పెట్టుకుని, తన సొంత ఖర్చులతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక నరేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు





● పార్టీ బలోపేతానికి సైనికునివలే పనిచేయాలి
● బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అమీర్‌పేట్ మండలంగా ఏర్పాటు
● బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలనీ, వారంతా బీఆర్ఎస్ బలోపేతానికి సైనికులులా పని చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం మండలంలోని అమీర్పేట్ గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. గుజరాత్ రాష్ట్రంలో రూ. 8 వందల పిచన్లు అందిస్తున్నారనీ, తెలంగాణలో ఒక్కొక్కరికీ రూ. 2 వేల చొప్పన పింఛన్లు అందిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీపీ, షుగర్ ఉన్నవారికి మందులు పంపిణీ చేస్తుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తొమ్మిదేండ్లలో మహేశ్వరం మండలానికి రైతుబంధు ద్వారా దళారుల ప్రమేయం లేకుండా ఇప్పటి వరకు రూ. 3 వందల 44 కోట్లు అందించినట్టు తెలిపారు.రైతు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. పార్టీ బలం పార్టీ కార్యకర్తలేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే, అమీర్‌పేట్‌ను మండటంగా ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకూ అందుతున్నాయన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా అభివృద్ధిలో ముందంజలో ఉందని తెలిపారు. మహిళా సంఘాలకు ఒక్కొక్క గ్రూపునకు రూ. 20 లక్షలు అందిస్తున్నామన్నారు. జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీస్సులతో 3వ సారి తిరిగి సీఎం కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రతి కార్యకర్తా బలపరుచాలని కోరారు. రాబోయే రోజులల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు అన్ని నియోజకవర్గాలు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ సునితాఆంద్యానాయక్, సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండుయాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ సెక్రెటరీ గుండెమోని అంజయ్య, పార్టీ మండలాధ్యక్షులు అంగోతు రాజునాయక్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు థామస్ రెడ్డి, నియోజక వర్గ ఉపా ధ్యక్షులు హనుమగల్ల చంద్రయ్య, బీసీసెల్ మండలాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బి.జంగయ్య, అమీర్పేట్ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, ఎంపిటిసి రాయప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు పెంటల వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు ఆవుల అశోక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి

● గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు
● తమ్మినేనికి మెమోరాండం అందజేసిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-మంచాల

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆరుట్ల గ్రామానికి జన చైతన్య యాత్ర సందర్భంగా వచ్చిన కా. తమ్మినేని వీరభద్రంకు మెమోరాండం అందజేశారు.అనంతరం పాండు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు గత 6 నెలలుగా పెండింగ్ ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలన్నారు. జీవో నెంబర్60 ప్రకారం పారిశుధ్య కార్మికులకు రూ.16,500, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ. 19, 500లు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22, 750 లు అందించి, పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి, జీవో 51ని రద్దు చేయాలన్నారు. పంచాయతీ కార్మికులు మృతి చెందితే వారి కుటుంబంలో ఒక్కరికీ ఉద్యోగం కల్పించాలన్నారు.పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని తెలిపారు. పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల 50 వేలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.ఈ సమస్యల పరిష్కారానికి జన చైతన్య యాత్ర బృందం ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి పగడాల యాదయ్య, యూనియన్ రాష్ట్ర నాయకురాలు జోగు మాదవి, జిల్లా బాధ్యులు అల్వాల రవి కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ పొచమోనీ కృష్ణ, నాయకులు బి.శంకరయ్య, నందిగామ సురేష్ తదితరులు ఉన్నారు.

నోములకు జిల్లా స్థాయి జాతీయ అవార్డులు



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని నోముల గ్రామానికి జిల్లా స్థాయి జాతీయ గ్రామ పంచాయతీల అవార్డులు వచ్చాయి. అవి పేదరిక నిర్మూలన పంచాయతీ విభాగంలో ప్రథమ బహుమతి, మహిళా సంక్షేమ పంచాయతీ విభాగంలో తృతీయ బహుమతులు రావడం జరిగింది. ఆ అవార్డులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్ కు, పంచాయతీ కార్యదర్శి డి.దివ్యలు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎంపీపీ జాటొత్ నర్మద లచ్చి రాం, జడ్పీటీసీ మర్రి నిత్యనిరంజన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో తేజ్ సింగ్ తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-శంకర్‌పల్లి

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 59 జీవో ప్రకారం మండలంలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చెందిన 13 మంది లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసమే పని చేస్తుందన్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని పథకాలన్నీటినీ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్నారని అన్నారు. 59 జీవో ప్రకారం ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకుంటే వారికే రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో వేణు వేణుమాధవ్, ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్ రెడ్డి, తహసీల్దార్ నహీముద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక, ఆర్ఐ విక్రమ్, లబ్దిదారులకు వై. చిట్టెమ్మ, మిర్జాగూడ వార్డు సభ్యులు వై. ప్రవీణ్ కుమార్, లబ్దిదారులు ఉన్నారు.

బెస్ట్ అవార్డు అందుకన్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశస్విని





నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ చేవెళ్ల సూపర్‌వైజర్ యశస్విని బెస్ట్ అవార్డు అందుకుంది. ఈ అవార్డును రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అనిత హరినాథ్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జిల్లా కలెక్టర్ కలిసి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశస్వికి అవార్డు అందజేశారు.

పేదలకు సీఎం సహాయ నిధి కొండంత అండ

- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

సీఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండ అని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవలే అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. సీఎం సహాయనిధి ద్వారా 86 మందికి రూ.53,25,000, ఎల్‌వోసీ ద్వారా నలుగురికి రూ.15,00,000 మొత్తం రూ.68,25,000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉండే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్దిపొందుతున్నారన్నారు. పరిగి నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎంతోమందికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామని, ప్రజలను దీనిని సద్వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్, ముకుంద అశోక్ కుమార్, ఎంపీపీ అరవింద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, అశోక్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు హాజీ పటేల్, పరిగి పట్టణ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, పూడూరు ఎంపీపీ మల్లేష్, దోమ మండల ప్రెసిడెంట్ గోపాల్, కుల్కచర్ల మండలాధ్యక్షుడు సుధాకర్, గండీడ్ మండలాధ్యక్షుడు పెంట్యా నాయక్, వివిధ మండలాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





'ప్రతి విద్యార్థికీ పదో తరగతి ఎంతో ముఖ్యం'



నవతెలంగాణ-పరిగి

ప్రతి విద్యార్థికీ పదో తరగతి ఎంత ముఖ్యమని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో పరిగి పోలీస్ వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్కిల్‌డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పదోతరగతి అనేది విద్యార్థులు ఎదగడానికి ఒక పునాది లాంటిదన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై విఠల్‌రెడ్డి, ఎంపీపీ అరవింద్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ పరిగి మండలాధ్యక్షుడు ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, లక్ష్మి, మైనార్టీ ప్రెసిడెంట్ హాజీ పటేల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైస్ ఎంపీపీ భరోసా



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని మోత్కూరు పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడానికి, పరీక్షాకేంద్రానికి వెళ్లటానికి, కావలసిన ఆటోలను ఏర్పాటు చేస్తానని దోమ వైస్ఎంపీపీ గురుమిట్కల్ మల్లేశం హామీ ఇచ్చారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని, పరీక్ష రాయడానికి వెళ్తున్న సమయంలో వాహనాలు ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు. ఎంపీ రంజిత్ రెడ్డి అందించి పరీక్షా ప్యాడ్లను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు మోత్కూరు గ్రామం తరపున ఎంపీ రంజిత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

'అంతరించిపోతున్న కళలను ప్రోత్సహించాలి'



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

అంతరించిపోతున్న కళలను ప్రోత్సహించాలని సర్పంచ్ కె.రాజిరెడ్డి, రైతు మండలం కో ఆర్డినేటర్ బోయిని లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. దోమ మండల కేంద్రంలో ప్రారంభమైన వెంకటేశ్వరస్వామి మహత్యం ప్రారంభ కార్యక్రమంలో దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి, రైతు మండలం కో ఆర్డినేటర్ బోయిని లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్, వార్డుసభ్యులు అంజి, డప్పు రమేష్, ఆట ప్రదర్శకులు పాల్గొన్నారు. అంతరించి పోతున్న కళలను మళ్ళీ ప్రదర్శన ద్వారా చూపుతున్న కళాకారులకు కార్యక్రమానికి హాజరైనా వారు అభినందనలు తెలిపారు. ఆటను చూడడానికి జనం తండోప తండాలుగా రావడంతో పంచాయతీ దగ్గర స్థలం జనం నిండి పోయింది. కార్యక్రమంలో నాటక బృందం సభ్యులు జకారం నారాయణ, చాకలి లక్ష్మణ్, బోజి రెడ్డి, సురేష్‌గౌడ్, చాకలి వెంకటయ్య, చంద్రయ్య, తిరుపతి, ప్రవీణ్, బుచయ్య, పుట్నాల అనంతయ్య, వెంకటయ్య, భీమయ్య, రిపోర్టర్లు ఈనాడు నర్సింలు, నవతెలంగాణ శివభాస్కర్‌రెడ్డి, జ్యోతిశేఖర్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి కల్యాణం



నవతెలంగాణ-తాండూర్‌రూరల్

తాండూరు మండలం చెంగోల్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి ఆలయంలో వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఈ కళ్యాణాన్ని గ్రామస్తులంతా నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేస్తారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కృష్ణయ్య, శంకర్ యాదవ్, వివేకానందయ వజన సంఘం అధ్యక్షులు రాముయాదవ్, గ్రామపెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

భవాని ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



- పాల్గొన్న ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న భవాని మాత ఆలయ నిర్మాణానికి మంగళవారం పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, గ్రీన్ మర్చంట్ అధ్యక్షుడు రాజుతో కలిసి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఆలయ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపీపీ అర వింద్ రావు, బీఆర్ఎస్ పరిగి మండల ధ్యక్షుడు ఆంజనేయులు, పరిగి పట్టణ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, బీ ఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, ప్రభాకర్ గుప్తా, జగదీశ్వర్, కౌన్సిలర్ కిరణ్, రవి, నాగేశ్వర్ వ్యాపారస్తులు వీరేశం, అరవింద్, రాజేష్, బిచ్చప్ప, ఆకారం మాణిక్యం, విజయ్, సంగప్ప, ఈశ్వరప్ప, నాగరాజు, వెంకటేశం, పాల్గొన్నారు.



సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-పరిగి

పరిగి మండల పరిధిలోని రంగాపూర్‌లో మంగళవారం శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మహవీర్ ఆస్పత్రి వారు ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంప్‌ను ఎంపీపీ అరవింద్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలని సత్యసాయి సేవా సమితి వారు ఇటువంటి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దలక్ష్మి, సత్యసాయి సేవా సమితి సాయిరాం, వెంకట్ రెడ్డి, నర్సింలు, పంచాయతీ కార్యదర్శి జేఎం విశ్వతేజ, నాయకులు విజయ్ తదితరులున్నారు.

'ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి'



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దారూర్ మండల పరిధిలో బాచారంలో రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ధరించడం పట్ల వాహనదారులకు ఎస్ఐ సంతోష్ కుమార్ అవగాహనా కల్పించారు. ఇటీవల చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ద్విచక్రవాహనదారులు హెల్మెంట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల సంభవిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో దారూర్ పోలీసులు పాల్గొన్నారు.



దోమ మండల పరిధిలోని కొత్తపల్లికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం, బూత్ అధ్యక్షులు టి.మల్లయ్య, కేసీఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మణికంఠ, మురారి, కుర్మయ్య, రాజు, మల్లయ్య శ్రీను బీజేపీ జిల్లా నాయకులు అజయ్ కుమార్ రెడ్డి, ఐనపుర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

రైతులు సహకరిస్తేనే సంఘం అభివృద్ధి

- కోరం లేక ప్రాథమిక సహకార సంఘం సర్వసభ సమావేశం వాయిదా
- చైర్మన్ లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

రైతులు సహకరిస్తేనే ప్రాథమిక సహకార వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని తట్టేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డి తెలిపారు. పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 2100మంది సభ్యులకు గాను, సర్వసభ సమావేశానికి 215 మంది సంఘ రైతులు రావాల్సి ఉండగా, 115 మంది రైతులు హాజరు కావడంతో పూర్తిస్థాయిలో రైతులు హాజరు కాకపోవడంతో సమావేశానికి వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంజయ్య, డైరెక్టర్లు, సీఈఓ రాజమౌళి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు తీసుకున్న రైతులు మార్చిలోపు చెల్లించాలి



- పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

ధారూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. ధరూర్ వారి ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించామని సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలు తీసుకున్న రైతులు మార్చి చివరి వారికి రుణాలు చెల్లించి సంస్థను అభివృద్ధికి తోడ్పాటు పడాలని కోరారు. ఖరీఫ్ 2023, 24 సంవత్సరానికి గాను స్వల్పకాలిక రుణాలకు రూ.2 కోట్లను మంజూరు హైదరాబాద్ జిల్లా కేంద్రం సహకార సంఘం బ్యాంకు వారిని కోరుతూ సంఘం సభ్యులు తీర్మానం చేశారు. సమావేశంలో డైరెక్టర్లు సుధాకర్ గౌడ్. అబ్దుల్ కరీం.రవీందర్. టీ. గోపాల్ రెడ్డి .మల్లమ్మ శివకుమార్ .జరీనా బేగం. గోపాల్ రెడ్డి తుల్జా నాయక్ సీఈవో నరసింహులు సిబ్బంది పాల్గొన్నారు

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం రణరంగం

- బీఆర్ఎస్‌లో రెండు వర్గాల మధ్య కొట్లాట
- టెంట్ కూల్చివేత
- ఇరువురి మధ్య వాగ్వివాదం, తోపులాట
- పోలీసుల జోక్యంతో సర్దుమణిగిన వివాదం



నవతెలంగాణ వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం రణరంగంగా మారింది. బీఆర్ఎస్‌లో రెండు వర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అనుకూల వర్గం, అసమ్మతి వర్గం మధ్య గొడవ జరిగింది. ఇరువురు తగ్గకపోవడంతో కొట్లాటకు దారితీసింది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో వివాదం సద్దుమణిగింది. వికారాబాద్ పట్టణంలోని నాగేష్ గుప్త గార్డెన్‌లో ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించింది. దాదాపు 100 మంది సీనియర్ నాయకులు హాజరయ్యారు. పార్టీ ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించే వరకు పార్టీలో ఉంటూ సేవ చేసిన ఉద్యమకారులను, రాజకీయ నాయకులను వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దూరంగా ఉంచుతున్నారని అంశంపై ప్రధాన చర్చ జరిగింది. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వ్యతిరేక వర్గంలో ఒకరికి టికెట్ ఇప్పించే విషయమై సమాలోచన చేశారు. ఈ విషయమై అప్పుడప్పుడు బహిరంగంగా మాట్లాడిన అందరూ ఒకే వేదికపై చేరి చర్చ చేయడం ఇదే మొదటిసారి. దీంతో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వర్గం మండిపోయి ఎమ్మెల్యే వ్యతిరేక వర్గంతో వాద్వివాదానికి దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఏంటనీ నిలదీశారు. ఇరువర్గాల మధ్య మాట, మాట పెరిగి వాగ్వివాదానికి దిగారు. అంతటితో ఆగకుండా ఇరువురు తోసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం కోసం ఏర్పాటుచేసిన టెంట్‌ను కూల్చి వేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు వికారాబాద్ డీఎస్పీ ఆధ్వర్యంలో ఘటనా స్థలానికి వెళ్లారు. ఇరువురిని సముదాయించారు. అనుమతి లేకుండా ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మెతుకుఆనంద్ వ్యతిరేక వర్గంను తీవ్రంగా మందలించారు., సభలు, సమావేశాలు నిర్వహిస్తే పోలీసు అనుమతి తప్పనిసరి చెప్పారు. ఎమ్మెల్యే అనుకూల వర్గం వారిని సైతం డీఎస్పీ మదలించారు. దీంతో బీఆర్ఎస్ నేతలు సైలెంట్ అయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వ్యతిరేక వర్గం వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆనంద్ పతనం మొదలైందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానమే కాకుండా పార్టీ నాయకులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు, పార్టీలో వర్గాలను ఏర్పాటు చేసి పార్టీ నష్టపోయే విధంగా పూనుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ కోసం పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నాగేందర్‌గౌడ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, కృష్ణ, నందు, రామేశ్వర్, రమేష్, హనుమంతరెడ్డి, మల్లారెడ్డి, లింగయ్య, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



తట్టేపల్లిని మండలంగా ప్రకటించాలి

- పార్టీలకు అతీతంగా ఉద్యమం చేపట్టాలి
- లేదంటే రాజీనామా చేస్తా
- సహకార సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

తట్టేపల్లి ప్రాంతాన్ని మండలంగా ప్రకటించాలని తట్టేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దేముల్ మండల పరిధిలోని తట్టిపల్లి గ్రామంలో చైర్మన్ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్, మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్, ప్రాథమిక వ్యవసాయ సంఘం డైరెక్టర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తట్టేపల్లి ప్రాంతాన్ని మండలంగా ప్రకటించకపోతే ముకుమూడిగా రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. త్వరలో తట్టేపల్లి మండలం కోసం కార్యచరణ చేపడతామని తెలిపారు. మాజీ సర్పంచులు వీరేశం, నారాయణగౌడ్, డైరెక్టర్ బసవరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంఘం సభ్యులు మరణిస్తే ఆర్థిక సాయం చేస్తాం

- బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- వికారాబాద్ డెస్క్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు రైతులు అకాల మరణం చెందితే ఆర్థిక సాయం అందిస్తానని చైర్మన్ లక్ష్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయంలో మృతి చెందిన రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. నాగులపల్లి గ్రామానికి చెందిన చంద్రప్ప భార్య పుష్పమ్మ, బాయిమీది తండా గ్రామానికి చెందిన హిరిబాయి, ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘంలో సభ్యత్వం తీసుకున్న రైతులు చనిపోతే బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంజయ్య, సీఈఓ రాజమౌళి, సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలి

- ఎస్సై అరుణ్ కుమార్‌గౌడ్, వార్డెన్ తుల్జారాంగౌడ్



నవతెలంగాణ-మర్పల్లి

పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళనకు గురికావొద్దని ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్, వార్డెన్ తుల్జారామ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల వసతిగృహంలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతా వరణంలో చదువుకొని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. పదవ తరగతి ఉన్నత చదువులకు తొలిమెట్టు అన్నారు. తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణులు కావాలన్నారు. కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ సుమలత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, ట్యూటర్స్ మంజుల, శారదమ్మ, నవనీత, భాగ్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుపై కక్షపూరిత చర్యలు మానుకోవాలి



- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్
- రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు నిరసిస్తూ నార్సింగ్‌లో దీక్ష

నవతెలంగాణ-గండిపేట్

ప్రశ్నించే గొంతుపై కక్షపూరిత చర్యలు మోడీ సర్కార్ మానుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు. అంతకుముందు నార్సింగి ప్రధాన రహదారి నుండి దీక్ష స్థలం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రకు మంచి స్పందన రావడంతో కేంద్రంలో మోడీ సర్కార్ కక్షపూరిత చర్యలు తీసుకుంటుందన్నారు. రాహుల్ గాంధీ రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తున్నాడని అన్నారు. దాంతో భయపడిన మోడీ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్‌యాదవ్, రాష్ట్ర నాయకులు డి.కిరణ్ కుమార్, నాయకులు పాపిరెడ్డి, నవీన్‌కుమార్, శంషాబాద్ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, సంజీవయాదవ్, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు జితేందర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- 17వ వార్డులో కంటి వెలుగు కేంద్రం ప్రారంభం
- కమిషనర్ సత్య బాబు, కౌన్సిలర్ ఉషారాణి



కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకురాలు

నవతెలంగాణ-గండిపేట్

కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నార్సింగ్ సత్యబాబు, కౌన్సిలర్ కే.ఉషారాణి అన్నారు. మంగళవారం నార్సింగ్ మున్సిపాలిటీలోని 17వ వార్డులో పాత మున్సిపల్ ఆఫీస్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని కమిషనర్‌తో కలిసి కౌన్సిలర్ ఉషారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న వారందరూ పరీక్షలు చేసుకోవా లన్నారు. చూపు సరిగా కనబడకుండా ఇబ్బందులు పడుతున్న వారందరూ పరీక్షలు చేయించుకొని, మందులు, అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ వైద్యాధికారి డాక్టర్ పద్మ, కమిషనర్ సత్యబాబు, డాక్టర్ రియాజ్, ఏఎన్ఎంలు జయ, తేజ, అంగన్‌వాడీ టీచర్లు రాణి, అన్నపూర్ణ, ఆశావర్కర్లు లత, శంకరమ్మ, అరుణ, సూపర్వైజర్ జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తాం

- మేయర్ మహేందర్ గౌడ్
- జలమండలి సీజీఎంతో కలిసి పర్యటన

నవతెలంగాణ-గండిపేట్

వేసవి కాలం రాకముందే ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి వార్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కాలనీలో దశలవారీగా పైపులైన్లు ఏర్పాటు చేసి, తాగునీటి సమస్యను శాశ్వ తంగా పరిష్కరిస్తామన్నారు. అందరి సహకారంతో కార్పొరేషన్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేందర్, జలమండలి అధికారులు అన్నమయ్య, తదితరులు పాల్గొన్నారు.



మెప్మా బజార్ సద్వినియోగం చేసుకోవాలి

- మణికొండ చైర్మన్ నరేందర్



నవతెలంగాణ-గండిపేట్

మణికొండ మున్సిపాలిటీ మర్రిచెట్టు వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజారును సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ మర్రిచెట్టు వద్ద ఎస్‌హెచ్‌జి గ్రూపు వారు స్టాల్‌ను ఏర్పాటు చేసి స్వయం ఉపాధిని కల్పించారు. వస్తువులు తయారీ, అమ్మకాలు వంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ పాల్గుణకుమార్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- కందుకూరులో సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-కందుకూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి, గ్రామాభివృద్ధికి కృషి చేయడం సంతోషకరమైన విషయమని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో ఎస్ఆర్‌జీఎస్ నిధుల నుంచి రూ. 40 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శమంతకమణి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సురసాని రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు మోహన్ రెడ్డి, ప్రశాంత్ చారి, వెంకటేష్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, రామిరెడ్డి, స్థానిక నాయకులు రాకేష్ రెడ్డి, గణేష్, రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకోవాలి

- బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి వగ్గు ప్రభాకర్

నవతెలంగాణ-ఆమనగల్

పీఎస్ పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి వగ్గు మహేష్ అన్నారు. మంగళవారం ఆమనగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రశ్న పత్రాల లీకేజీపై చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేపట్టిన రాష్ట్ర కమిటీ నాయకులను అరెస్టు చేయడం సరికాదని హితవు పలికారు. పోలీసుల అదుపులో ఉన్న బీజేవైఎం నాయకులను బేషరతుగా విడుదల చేయకుంటే ఏప్రిల్ 3 న ఆమనగల్ కు విచ్చే స్తున్న రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను అడ్డు కుంటామని హెచ్చ రించారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కండె సాయి, అసెంబ్లీ కన్వీనర్ అనిల్, కోకన్వీనర్ మల్లేష్, స్థానిక నాయకులు రాజశేఖర్, సాయి బాబా, శ్రీకాంత్, బాలు, సాయితేజ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతోనే ఉత్తమ ఫలితాలు

- పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- బీజేపీ నాయకులు వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్



నవతెలంగాణ-చేవెళ్ల

ఆత్మవిశ్వాసంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని చేవెళ్ల నియోజకవర్గం బీజేపీ నాయకులు వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండలంలోని గుండాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులంతా నిరు పేదలేనని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం వంటి గొప్ప గొప్ప మహనీయులు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవారేనని గుర్తు చేశారు. ఆ మహనీయుల స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్ష భయం వీడి ఆత్మవిశ్వాసంతో రాసీ ముందుకు సాగితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్, బీజేపీ నాయకులు పెంటరెడ్డి, మల్లారెడ్డి, కిసాన్ మోర్చ వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ శేఖర్, నాయకులు మాధవ రావు, వెంకట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి





- సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, స్కూల్ వైస్ చైర్మన్ దుడ్డు మల్లయ్య

నవతెలంగాణ-తలకొండపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధి సాధ్యమవుతోందని సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య అన్నారు. మంగళవారం చౌదర్ పల్లి గ్రామంలో జరుగుతున్న ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మనబడి అభివృద్ధి పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గుర్తించిన చౌదర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు-మనబడి'లో భాగంగా మంజూరైన రూ.3,68602 నిధులతో సత్వరమే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో మన ఊరు-మనబడి కింద తీసుకున్న పనుల్లో భాగంగా మేజర్ మైనర్ మరమ్మతులకు మంజూరైన నిధులు రూ.2,18199లు కాగా, విద్యుదీకరణకు మంజూరైన నిధులు రూ.36,710 36 వేలు, తాగునీటి వసతికి నిధులు రూ.1,13,693 మంజూరైనట్టు తెలిపారు. ఉన్న తరగతి గదులకు కిటికీలు, తలుపులు బదులుగా, అదనపు తరగతి గదుల నూతన పనులను త్వరగా పూర్తిచేస్తామని తెలిపారు. అంతేకాకుండా పూర్తి కావాల్సిన పనులు ఎప్పటికప్పుడూ విద్య శాఖ అధికారులు పర్యవేక్షించనున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టి కూడా, అధికారుల సమన్వయంతో పనులను త్వరగా పూర్తి సహకరిస్తారని హామీనిచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, స్కూల్ వైస్ చైర్మన్ దుడ్డు మల్లయ్య, ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో నిరుపేదలకు భరోసా

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-తలకొండపల్లి

సీఎం సహాయనిధితో నిరుపేదలకు భరోసానిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం రాంపూర్ గ్రామ పంచాయతీకి చెందిన లబ్దిదారులు శమంతకు రూ.32 వేలు, మధురారెడ్డికి రూ.28 వేలు, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరై సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ ఆలయ చైర్మెన్ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు హరిమోహన్ రెడ్డి, వార్డు సభ్యులు ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు జంగయ్య నాయకులు నరోత్తంరెడ్డి, వెంకటయ్య, బాల కుమార్ గౌడ్, పర్వతాలు యాదవ్, రాజు, తిరుపతి రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



- సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ, అభివృద్ధికి కృషి చేస్తుందని రావులపల్లి గ్రామ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలోని కావలి కిష్టయ్య ఇంటి నుంచి హనుమాన్ టెంపుల్ వరకు, టెంపుల్ కాలనీలో రూ.35 లక్షల సీసీ రోడ్డు పనులు సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, పల్లె ప్రగతి పనులతో గ్రామాల రూపు రేఖలు మారి పోయాయని తెలిపారు. ఇప్పటికే రావులపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. గ్రామంలోని నెలకొన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే, వాటిని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ జంప్లా నాయక్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-ఆమనగల్

గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ జంప్లా నాయక్ ను కడ్తాల్ మండల కేంద్రములో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల కాళోజీ నారాయణ రావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ నిర్వహించిన ఎం సీ హెచ్ కార్డియో థొరాసిక్ సర్జరీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా మంగళవారం కడ్తాల్ మండల కేంద్రములోని తన ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ జంప్లా నాయక్‌ను కాంగ్రెస్ నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ముదిరాజ్, మండల అధ్యక్షుడు బిచ్యా నాయక్, సర్పంచ్ రాములు నాయక్, నాయకులు రామకృష్ణ, సత్యం, చందులాల్, జగన్, రవి, బాలరాజు, భరత్, శ్రీను, శంకర్, కొట్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి



తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెంది దుర్గాపురం అలివేల అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి ,బోదాస్ నరసింహ ద్వారా రూ. 3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ యాదయ్య, జానయ్య, నాగేష్, శ్రీను, యువ నాయకులు బోధసు నరసింహ తదితరులున్నారు.



బీఆర్ఎస్ రాంపూర్ గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస యాదవ్ రూ.2 వేలు, రాంపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు రూ. వెయ్యి,అలివేల మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, రాంపూర్ గ్రామాధ్యక్షులు చిన్నహరి మోహన్‌రెడ్డి, రాంపూర్ గ్రామ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మెన్ శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీటీసీ కటికల యాదయ్య, మాజీ సర్పంచ్ యాదయ్య, రాష్ట్ర యువజన గౌడ సంఘం ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆయుష్మాన్ భారత్' ను సద్వినియోగించుకోవాలి

- ముస్సిపల్ చైర్మెన్ రాంపాల్ నాయక్, కౌన్సిలర్ యాదమ్మ శ్రీశైలం యాదవ్
- ఆదర్శనగర్ కాలనీలో లబ్దిదారుల వివరాల నమోదు



నవతెలంగాణ-ఆమనగల్

గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య యోజన పథకంలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఉన్న ఆదర్శనగర్ కాలనీలో మంగళవారం స్థానిక కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య యోజన పేర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య యోజన పథకం ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల వరకూ ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య యోజన పథకంలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొండల్‌రెడ్డి, సత్తయ్య, కృష్ణయ్య, మల్లయ్య, వహీద్, తోట యాదయ్య, లక్ష్మమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

- మండల వ్యవసాయ అధికారి రాజు

నవతెలంగాణ-తలకొండపల్లి



రైతులందరికీ ప్రభుత్వ అండంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి రాజు అన్నారు. మంగళవారం పడకల్ గ్రామంలోని వివిధ రైతు పొలాలలో జిల్లెల్ల శ్రీశైలం, జిల్లాల కృష్ణ, మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు.అకాల కురిసిన వర్షాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెగుళ్ళ నివారణ చర్యలు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్ర పథకాలు

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ రమణ
- కడ్తాల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశం



నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ జిల్లా ఇన్ చార్జి ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కంబాలపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన సమావేశం జరిగింది. స్థానిక ఎంబీఏ గార్డెన్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ రమణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, ఎంపీపీ కమ్లి మోత్యానాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని పిలుపు



నిచ్చారు. కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆనంద్, జక్కు అనంత్‌రెడ్డి, ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్, లచ్చిరామ్‌నాయక్, మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్, సర్పంచ్లు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, తులసి రామ్‌నాయక్, సులోచన సాయిలు, హంస మోత్య నాయక్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు జోగు వీరయ్య, ఏఎంసీ డైరెక్టర్లు లాయఖ్ అలి, నర్సింహ గౌడ్, నాయకులు మహమ్మద్ ఇర్షాద్, కంబాలపల్లి అంజి, యాదగిరి రెడ్డి, వెంకటేష్, సాయికుమార్, బీక్యా నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న 'ఐక్యత పౌండేషన్'





- ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి

క్రీడారంగానికి 'ఐక్యత ఫౌండేషన్' ఆధ్వర్యంలో అధిక ప్రాధాన్యతనిస్తున్నట్టు క్రికెట్ ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పడమటి తండా గ్రామపంచాయతీ పరిధిలోని సంఘుయపల్లితండాలో మొదటి ప్రీమియర్ లీగ్‌ను ఆయన ప్రారంభించారు. దాంతోపాటు సంగాయిపల్లి తండాను సందర్శించి అక్కడ ఉన్నటువంటి ఆంజనేయ స్వామి ఆలయం, పాఠశాలను సందర్శించి, వాటి అభివృద్ధికి సహకరిస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉప సర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు శంకర్ నాయక్, రఘునాయక్, బాట నాయక్, గోపాల్, లక్ష్మణ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం చుక్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల అతి పురాతనమైన శ్రీ కల్కిదోన వేణుగోపాల స్వామి ఆలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించి, ఆలయ చైర్మన్ శ్రీ పట్టాభిరామ శర్మ శాస్త్రితో హార తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కల్యాణ్ కర్ ప్రేమోజి కృష్ణమూర్తి, జంగయ్య ,శంకర్, శ్రీను, శ్యామ్ సేట్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి

- సర్పంచ్ సౌడమోని వెంకటయ్య

నవతెలంగాణ-తలకొండపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాబివృద్ధి సాధ్యమవుతోందని సర్పంచ్ సౌడమోని వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంతారం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ చట్టంలో భాగంగా రూ.5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైనట్టు తెలిపారు. విడతల వారీగా గ్రామంలోని అన్ని కాలనీలలో సీసీరోడ్లు నిర్మించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీను, భగవంతు, మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, నాయకులు సౌడమోని రాములు, వెంకటయ్య, అంజయ్య, మహేష్, మల్లేష్, ఆగయ్య, కుమార్, లక్ష్మయ్య, యాదయ్య, బాలస్వామి, రమేష్ పాల్గొన్నారు.

అంతప్పగూడలో చండీయాగం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండల పరిధిలోని అంతప్పగూడ గ్రామంలో మంగళవారం చండీయాగం ఎంతో ఘనంగా జరిగింది. గ్రామంలో పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో చండీయాగంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ అలివేలు రాములు, మాజీ ఎంపీటీసీ దశరథ, మాజీ సర్పంచ్ అమృతబీరయ్య, ఎంపీటీసీ మేఘనాసంజీవరెడ్డి, సింగపురం శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ అవినాష్ (బబ్బి), నరసింహులు, చిన్న, శ్రీనివాస్‌రెడ్డి, విట్టల్ రెడ్డి, పరమేశ్వర్, కిష్టయ్య, పెంటయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





ఘనంగా శ్రీవాస్తవ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తలకొండపల్లి

బీఎస్ఎస్ ఎస్ఐ వరప్రసాద్ కుమారుడు శ్రీవాస్తావ్ జన్మదిన వేడుకలను మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని స్వేరో సర్కిల్లో ఘనంగా జరుపుకున్నారు. శ్రీవాస్తావ్ పుట్టినరోజు సందర్భంగా ఎస్ఐ వరప్రసాద్ తలకొండపల్లి స్వేరో సర్కిల్లో ఇద్దరి అమ్మాయిలకు బ్యాగులు, మిగతా విద్యార్థులకు, ఫ్యాట్స్, పెన్నులు, నోట్ పుస్తకాలు, పంపిణీ చేశారు. పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు చాక్లెట్లు స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ వాస్తవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తలకొండపల్లి ఎస్ఐ వెంకటేష్, సురేష్, దర్శన్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు పరాకాష్ట

- కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం
- చేవెళ్లలో సత్యాగ్రహ దీక్ష



నవతెలంగాణ చేవెళ్ల

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం, మోడీ ప్రభుత్వ దురహంకారానికి నియంతృత్వ పోకడలకు పరాకాష్టగా మారిందని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం పక్కన సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...... కేంద్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలను కాంగ్రెస్ పార్టీతో సహా దేశవ్యాప్తంగా 14 పార్టీలో ఖండిస్తున్నాయని తెలిపారు. పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి శిక్ష పడ్డ 24 గంటల్లోనే పార్లమెంటులో లోక్ సభ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ భారత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో వస్తున్న విశేష స్పందన చూసి ఓర్వలేకనే బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నదని దుయ్యబట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమేనని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది చీకటి రోజుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల్ పీఎసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, భీమ్ భరత్, పీసీసీ కార్యదర్శులు ఉదయ్ మోహన్ రెడ్డి ,సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు పెంటయ్య గౌడ్, యాలాల మహేశ్వర్ రెడ్డి, రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, శ్రీరామ్ నగర్ ఎంపీటీసీ సభ్యుడు పట్నం రాంరెడ్డి, మాజీ సర్పంచులు ఇబ్రహీంపల్లి మల్లేష్ యాదవ్, పలుగుట్ట నరసింహులు, న్యాలట బాలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పలుగుట్ట మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, రామన్నగూడ ప్రభాకర్, ముడిమ్యల శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణం

- వేడుకలను తిలకించడానికి భారీగా తరలివచ్చిన భక్తులు



నవతెలంగాణ-షాబాద్

మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో వెలసిన బుగ్గరామేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో శ్రీ బుగ్గరామేశ్వర స్వామి దేవాలయంలో భాజభజంత్రీల మధ్య వేద పండితులు శివపార్వతుల వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు తీసుకువచ్చిన తలంబ్రాలు స్వామి వారికి పోయించారు. శివనామ స్మరణతో దేవాలయం మార్మోగింది. స్వామి వారి కళ్యాణం చూడడానికి భక్తులు పక్క జిల్లాల నుంచి అధిక సంఖ్యలో వచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు, సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి,గ్రామస్తులున్నారు.



ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసికంగా ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెల్జాల్ గ్రామంలో వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో విగ్రహాలు ప్రతిష్ఠించి 41 వ రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు యాదగిరి నర్సింహా శర్మ, నిర్మాణకర్త శ్రీనివాస మూర్తి వేద పండితులతో ఘనంగా దేవాలయ ప్రాంగణంలో మండల పూజ, యజ్ఞం శాంతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ వైస్ చైర్మన్ కున రవి, ఎంపీటీసీ అంబాజీ, వార్డు సభ్యుడు విజయ్ కుమార్, నాయకులు నరేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, అశోక్, విష్ణువర్ధన్ యాదవ్, చెన్నారెడ్డి, అంజి రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కృష్ణయ్య, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, శేఖర్ రెడ్డి, శేఖర్, బుచ్చయ్య, రాజేందర్ రెడ్డి, అంజి, సుల్తాన్, వెంకటయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.




వైద్య సేవలు అందించడం అభినందనీయం



- సర్పంచ్ శ్రీపాతి రజిత శ్రీనివాస్ రెడ్డి
- ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకుతోటపల్లిలో వైద్య శిబిరం
- 265 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం అభినందనీయమని ఆకుతోటపల్లి సర్పంచ్ శ్రీపాతి రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని ఆకుతోటపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ ఉప్పల అఖిల్ సారధ్యంలో కామినేని ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సంపాదనలో కొంత భాగాన్ని కేటాయించి వివిధ రూపాల్లో సేవా కార్యక్రమాలు చేపడ్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తలకొండపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్‌ను అభినందించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న 265 మందికి పరీక్షలు నిర్వహించి, వారికి కావాల్సిన మందులు అందజేసినట్టు డాక్టర్ ఉప్పల అఖిల్ తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు కొండయ్య, విజయ్, వెంకటేష్, మహేష్, శేఖర్, నాగిళ్ల జగన్, అంజద్, కిషోర్, బిక్కు, అనిల్, కృష్ణ, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



'పదిలో మంచి ఫలితాలు సాధించాలి'



నవతెలంగాణ-షాబాద్

విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని బీజేపీ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు వర్రీ తులసిరామ్ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదోవ తరగతి విద్యార్థులు పరీక్ష భయం వీడి ఆత్మవిశ్వాసంతో రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉన్నత చదువులకు 10 పునాది లాంటిదని 10 లో మంచి మార్కులు సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్, బీజేపీ మండలాధ్యక్షులు కిరణ్ కుమార్, యువ మోర్చా స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ఓబీసీ మోర్చా జిల్లా కార్య వర్గ సభ్యులు బర్క శ్రీశైలం, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బీర్ల శ్రీశైలం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేందర్, నాయకులు రాకేష్, గడ్డం శివ, గడ్డం మల్లేష్, వినయ్, పుడూర్ రమేష్, రాఘవేందర్, శశాంక్, శివ, రమేష్, నరేష్, మాధవరావు, వెంకటేశ్, పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్సీ, జడ్పీటీసీకి ఆహ్వానం





నవతెలంగాణ-తలకొండపల్లి

మండలం సంఘయిపల్లి గ్రామానికి చెందిన బహుజన నాయకులు మంగళ వారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీటీసీ తలకొండపల్లి ఉప్పల వెంకటేష్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తలకొండపల్లి మండలంలోని సంఘయిపల్లి గ్రామంలో ఏప్రిల్ 2వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఆహ్వానించినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే జ్ఞాన గ్రంథాలయం కోఆర్డినేటర్ జి.సుధాకర్, చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి యాదయ్య, వెంకటయ్య నవీన్ గౌడ్ , రమేష్, యువజన నాయకులు పబ్బ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-తలకొండపల్లి

ఆయుష్మాన్ భారత్‌ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రంగా రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామంలో 'ఆయుష్మాన్ భారత్' అవగాహన కల్పించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం రూ 5 లక్షల వరకూ ప్రయివేట్ ఆస్పత్రిల్లో చికిత్స చేయించుకునేందుకు అందజేస్తున్నారని తెలిపారు. తెల్ల రేషన్ కార్డుదారులందరూ అర్హు లని తెలిపారు. ఈ కార్య క్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు మహమ్మద్ సాదక్ అలీ, గ్రామ అధ్యక్షుడు ఇంజమూరి నరసింహ, బీజేవైఎం నాయకులు ఆయిల్ శ్రీశైలం గౌడ్, చింతకాయల శ్రీను, చీపిరి గోపాల్, బొగిగల శ్రీకాంత్, ఆంజనేయులు గౌడ్, నీరడి పాండు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతులు స్వీకరించిన ఎమ్మార్వో



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

ధరూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్‌లో సమస్యల పరిష్కారానికే ప్రజావాణి ఈ ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించడమే కాకుండా ప్రతీ సమస్య, భూసమస్యలపై వివరణ ఇస్తూ వినతులను తీసుకొని ప్రజలకు సేవ చేసే విధంగా ఎప్పుడూ ముందుంటామన్నారు. వారి సమస్య లపై తక్షణమే పరిష్కారం చూపిస్తామని ఏదైనా సమస్యుంటే కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరిస్తామని అదేకాకుండా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో భువనేశ్వర్ ఆర్ఐ వీరేశం పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.

ప్రాచీన కళలను కాపాడుకోందాం



- కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ శరత్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-వికారబాద్ డెస్క్

దోమ మండల కేంద్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం వీధి నాటకంలో భాగంగా మోత్కూరులో కేఎస్అర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డిని దోమ గ్రామ వెంకటేశ్వర స్వామి మహత్యం వీధి నాటకం పాత్రధారులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనం తరం వారికి విధినాటకం ఖర్చులకు రూ.20 వేలు పారితోషికన్ని ట్రస్ట్ చైర్మెన్ అందజేశారు. కార్యక్రమంలో పాత్రధారులు జే.నారాయణ, బోజిరెడ్డి, సూరయ్యగౌడ్, గోవర్ధన్, దస్తయ్య, అనంతయ్య, శ్రీనివాస్, ఐనపుర్ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలి

- ఎమ్మార్వో భువనేశ్వర్



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

మండల కేంద్రంలోని అర్హులైన వాళ్ళు డబుల్ బెడ్రూం గురించి దరఖాస్తు చేసుకోవాలని మండల తహసీల్దార్ ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 29 నుంచి ఏప్రిల్ 4.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ధరూరు కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం దరఖాస్తులను ఎమ్మార్వో కార్యాలయంలో స్వీకరించబడుతుందని దరఖాస్తుదారులు దారూరు మండలం గ్రామపంచాయతీ దారులై ఉండి మండల అనుబంధ గ్రామాలైన తిమ్మానగర్, లక్ష్మీనగర్ తండా వాసులు మాత్రమే ఉండాలని దరఖాస్తుదారులు 32 కాలామ్ ప్రొఫార్మా, ఆధార్ కార్డు, ఓటర్‌కార్డు. రేషన్‌కార్డు కులఆదాయ ధ్రువీకరణ పత్రాలు జతపరచాలని ప్రకటనలో తెలిపారు.

రాములు గౌడ్ కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-పరిగి

పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బీసీ కాలనీకి చెందిన రాములు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో మంగళవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ రాములుగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రి యల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు చిన్న నరసింహులు, పరిగి పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు కాకి విజయలక్ష్మి, ఎక్స్ సర్వీస్ మెన్‌కృష్ణ, కాలనీమహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే 'మన పల్లె మన ప్రగతి మన పైలెట్'

- జనం ముంగిట్లో జననేత పైలెట్ రోహిత్ రెడ్డి
- సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం
- రూ.85 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు,
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి స్పష్టం





నవతెలంగాణ-యాలాల

ప్రజా సంక్షేమానికి 'మనపల్లె మనప్రగతి మన పైలెట్' ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీనారాయణపూర్, మల్ రెడ్డి పల్లి, ఎన్కేపల్లి, అగ్గనూర్ గ్రామాల్లో ఎంపీపీ టి. బాలేశ్వర్ గుప్తా, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సి.రవీందర్ రెడ్డితో కలిసి రెండో రోజు 'పల్లె పల్లెకు పైలెట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జనం ముంగిట్లో జననేత ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి రాకను ప్రజానికం సాదరంగా స్వాగతం పలికారు. లక్ష్మీనారాయణ పూర్‌లో రూ. 35.50 లక్షలు ఉపాధి హామీ నిధులు, ఎన్కేపల్లిలో రూ.30 లక్షలు, మల్ రెడ్డి పల్లిలో రూ.10 లక్షల నిధులు మొత్తం రూ.85 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ముఖ్యఅథితిగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో సకల జనుల సంక్షేమం జరుగుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి తెలంగాణ మారుపేరుగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ సహాయంతో తాండూరు నియోజకవర్గానికి రూ. 134 కోట్లు తీసకువచ్చి ప్రతి గ్రామానికీ రూ. 50 లక్షలతో అభివృద్ధి పనుల ప్రోసిడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. 3 నెలల వ్యవధిలో ప్రతి గ్రామంలో రూ. 50 లక్షల నిధులు వెచ్చించి పనుల నిర్మాణం పూర్తి చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎన్కేపల్లిలోని ఇతర పార్టీల నుండి యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎన్కేపల్లిలో ఇద్దరు బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రామాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్, వైస్ ఎంపీపీ రమేష్, యాలాల సొసైటీ వైస్ చైర్మన్ వడ్డే రాములు, జిల్లా కో ఆప్షన్ సభ్యుల సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు అర విందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రఘు రెడ్డి, మహేష్ రెడ్డి, నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు



- ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే లబ్దిదారునికి రాష్ట్ర ప్రభుత్వం సాయం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. దోమ మండల ఆయా గ్రామాలకు చెందిన 16 సీఎం రిఫండ్ చెక్కులను మంజూరు చేయించి వారి లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, బొంపల్లి ఎంపీటీసీ రంగాపురం రాములు, శ్రీనివాస్‌రెడ్డి, ఖాలీల్‌పాషా, బుక్కాపాషా, షేర్‌ఖాన్, మెయిన్ పాషా, షఫీ, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

కొండాయపల్లిలో మద్యపాన నిషేధానికి తీర్మానం



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని కొండాయ పల్లిలో మంగళవారం సర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులు, యువజన సంఘం, మహిళ సంఘం, గ్రామసభ్యులు సమక్షంలో నేటి నుండి సంపూర్ణ మధ్యపాన నిషేదం అమలు చేశారు. అనంతరం షాపు యజమానులుకి నోటీసులు జారీ చేశామని పంచాయతీ కార్య దర్శి తెలిపారు. షాపు యజమానులు ఈ నిర్ణయాన్ని అతిక్రమిస్తే రూ.10000 వేలు జరిమాన షాపు లైసెన్స్ రద్దు చేస్తామని గ్రామ పంచాయతీ తీర్మాణంలో తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని జనచైతన్య యువజన సంఘం కోరింది. గ్రామాభివృద్ధి కోసం ఈ మద్యపాన నిషేధం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కరోనా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

- మండల వైద్యాధికారిని డాక్టర్ మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్
- కుల్కచర్లలో తాజాగా మరో 3 కరోనా కేసులు



నవతెలంగాణ కుల్కచర్ల

కుల్కచర్ల మండలంలో కరోనా కేసుల సంఖ్య మళ్లీ పెరుగుతోందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిని డాక్టర్ మాధురి కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పరీక్షల్లో ముగ్గురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని వారు తెలిపారు. మండల కేంద్రంలో పాజిటివ్ వచ్చిన వారి ఇంటికి వెళ్లి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కరోనా వ్యాప్తి పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆశావర్కర్ సునీత పాల్గొన్నారు.

శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయంలో కోడెల వేలం పాట

నవతెలంగాణ- కుల్కచర్ల

కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిది లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులు స్వామి వారికి సమర్పించిన మొక్కుగా చెల్లించిన 9 చిన్న కోడెలను ఆలయ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు. వేలంలో బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన బైండ్ల భీమయ్య రూ. 38 వేలకు దక్కించుకున్నారని ఆలయ చైర్మన్ రాములు, ఈవో సుధాకర్ తెలిపారు. ఈ కోడెలను కేవలం వ్యవసాయానికి మాత్రమే వాడుకోవాలన్నారు. కమిటీ సభ్యులు, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.





దోమ మండల పరిధిలోని బొంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శివాజీ విగ్రహానికి తన వంతు విరాళంగా తన అనుచరుల ద్వారా రూ.50 డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ రాములు, గ్రామ పెద్దలు అనంతరెడ్డి, వార్డుసభ్యులు భాస్కర్, చంద్రశేకర్, గిరి నాయకులు పవన్‌యాదవ్, లోకేష్, ప్రవీణ్‌యాదవ్, బల్జరమేష్, శివాజీ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

కౌలు రైతుల భూములను గుంజుకోవాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్
- సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర రోడ్డు షో
- ఫార్మాలో అక్రమాలకు పాల్పడిన అధికారుల చిట్టా బయట పెడతాం
- ఫార్మా రైతులను నిండా ముంచిన ప్రభుత్వం
- కౌలు రైతులు ఎవరూ భయపడొద్దు



నవతెలంగాణ-యాచారం

ఫార్మా పేరుతో దాదాపు 1400 ఎకరాల కౌలు రైతుల భూమిని రాష్ట్ర ప్రభుత్వం గుంజుకోవాలని చూస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాడిగళ్ల భాస్కర్ ఆరోపించారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర బైకు ర్యాలీ కొనసాగింది. యాచారం అంబేద్కర్ చౌరస్తాలో ర్యాలీ నిర్దేశించి భాస్కర్ మాట్లాడుతూ ఇప్పటికే ఫార్మా పేరుతో 19 వేల ఎకరాలకు పైగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిందని గుర్తుచేశారు. మండల పరిధిలోని కురుమిద్ద, తాడిపర్తి, నంది వనపర్తి, సింగారం గ్రామా లకు చెందిన దాదాపు 600 మంది పైగా రైతులు తరతరాలుగా ఓంకారేశ్వర ఆలయం పేరు మీద ఉన్న 14 ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ జీవి సున్నారని తెలిపారు. ఆ భూమిని ఫార్మా పేరుతో ఇక్కడున్న రెవెన్యూ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం గుంజుకొని రైతులను దగా చేయాలని చూస్తుందన్నారు. దాదాపు ఈ ప్రాంతంలో 500 ఎకరాలకు పైగా భూధాన్ భూమిని రెవెన్యూ అధికారులు, కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు మాయం చేశారని విమర్శించారు. ఆ భూమిలో ఎవరెవరి పాత్ర ఉందో త్వరలోనే బయటపెడతామని హెచ్చ రించారు. గుట్టుచప్పుడు కాకుండా రెవెన్యూ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి ఆ భూమిని మాయం చేశారని విమర్శించారు. ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యేకు అంతా తెలియదా అని ప్రశ్నించారు. కౌలు రైతులకు ఎర్రజెండా అండగా ఉంటుందని ఈ రైతు కూడా భయపడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే కౌలు రైతు లకు అండగా సీపీఐ(ఎం) పెద్ద ఎత్తున ఉద్యమాన్ని లేవదీస్తామని తెలిపారు. భూదాన్ భూములకు రెవెన్యూ అధికారులు ఎలా పరిహారం ప్రకటిస్తారని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర బృందం, బైక్ ర్యాలీ సీపీఐ (ఎం) శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నవతెలంగాణ కుల్కచర్ల

మండలం సాల్వీడ్‌కు చెందిన డబ్బు వెంకటయ్య మంగళవారం మృతి చెందడంతో విషయం తెలుసుకొన్న కెఎస్అర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తన అనుచరుల ద్వారా బాధిత కు టుంబానికి భరోసా కల్పిస్తూ, అంత్యక్రియల తక్షణ అవసరాలకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీజ ేవైఎం మండల అధ్యక్షుడు గడుసు మహిపాల్ , నర్సింలు, రంగి శేఖర్, గడుసు బీరయ్య, ఈడిగి రాజు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నేత మృతి



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

గుండెపోటుతో బీఆర్ఎస్ నేత మృతి చెందిన ఘటన మంగళవారం పెద్దేముల్ మం డల కేంద్రంలో చోటు చేసుకుంది... కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...పెద్దేముల్ గ్రామానికి చెందిన రైతు బంధు అధ్యక్షులు కృష్ణ గౌడ్ (55) తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. కృష్ణగౌడ్ మృతి చెందడంతో కు టుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యా రు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి పలువురు నాయకులు తెలిపారు.

భద్రాద్రి సీతారామ కల్యాణ తలంబ్రాలకు ఆర్టీసీ డీఎంకు విరాళం



- ఇందూరు ఎంపీటీసీ పటేల్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

భద్రాద్రి సీతారామ కళ్యాణ తలంబ్రాలకు మంగళవారం పెద్దముల్ మండలం ఇందూరు ఎంపీటీసీ పటేల్ ప్రవీణ్ కుమార్ డిపో మేనేజర్‌కు రూ. 11 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమానికి రామ్‌రెడ్డి, ఆర్టీసీ శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విట్టల్ రెడ్డి దళం అధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలకు అండగా ఉంటాం'



నవతెలంగాణ-కుల్కచర్ల

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా మని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని బీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రా మంలో కాంగ్రెస్ నాయకులు డప్పు వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ తెలుసుకోని స్థానిక నాయకులతో రూ.7500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ఘనపూర్ శ్రీనివాస్ సర్పంచ్ బాలయ్య, కావాలి హనుమంతు, లాలు, లక్ష్మయ్య, హనుమంతు, శ్రీనివాస్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- చైర్మన్ లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని చైర్మన్ లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం పెద్దేము ల్ మండల పరిధిలోని తట్టేపల్లి ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం నూతనంగా నిర్మిస్తున్న ఎరువుల గోదాం పనులను చైర్మన్ లక్ష్మారెడ్డి పరిశీలించారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నాబార్డ్ నిధుల ద్వారా రూ. 62 లక్షల 50 వేలతో గోదాం నిర్మాణ పనులు చేపడుతున్నమని తెలిపారు. త్వరలో గోదాం నిర్మాణం పను లు చేపట్టి రైతులకు ఎరువుల కోసం రైతులకు ఎరువుల కోసం అందు బా టులోకి తీస్తామని అన్నారు.



దోమ మండల పరిధిలోని ఐనాపూర్‌కు చెందిన బైకని మల్లమ్మ భర్త ఆంజనేయులు గత సంవత్సరం అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందాడు. సీఎం సహాయ నిధి నుండి రూ.46 వేల చెక్కును మంజూరు చేయించి బాధితునికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, అయినాపూర్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కోనేరు రుక్మయ్యగౌడ్, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

బీజేపీలో పలువురు చేరిక



నవతెలంగాణ-తాండూరు

తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం తాండూర్ పట్టణ కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ కాంగ్రెస్ యువ నాయకులు చేరారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు అంతారం కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన యువ నాయకులు నరేష్, అనిల్, సాయి శివ, మహేష్, కిరణ్ గౌడు, నవీన్, తదితరులు జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుదర్శన్ గౌడ్, రజినీ కాంత్, దోమ కృష్ణ, భద్రేశ్వర్, జహీర్ అబ్బాస్, విక్రమ్ రెడ్డి, సతీష్, గోవింద్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

కుటుంబ తగాదాలతో గుర్తుతెలి యని పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం పెద్దేముల్ మండలంలో చోటుచేసు కుంది... కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... బుద్ధారం గ్రామానికి దోరేంటి గోపాల్ రెడ్డి (39) తాండూరు పట్టణంలోని గంగోత్రి ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయు లుగా పని చేస్తున్నారు. కుటుంబ తగాదాలతో మనస్థాపం చెంది పురుగుల మందు సేవిం చారు. కుటుంబ సభ్యులు గమనించి 102 అంబులెన్స్‌లో తాండూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

బీజేపీకి చరమగీతం పాడాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-అడిక్‌మెట్

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బీజేపీకి చరమగీతం పాడాలనీ, మతోన్మాద బీజేపీ కార్పొరేట్ విధానాలను నుంచి దేశాన్ని రక్షించుకుందామని సీపీఐ (ఎం) ముషీరాబాద్ నియోజకవర్గ కార్యదర్శి ఎం.దశరథ్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.వెంకటేష్ పిలుపునిచ్చా రు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య యాత్రలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.దశరథ్ మాట్లాడుతూ దేశంలో 15 మంది అత్యధికంగా సంప న్నులు ఉన్నారన్నారు. ఆదానీ, అంబానీ లాంటి వారిపై బీజేపీ ప్రభుత్వం ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేయడం బీజేపీ, మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఈ దాడుల అనంతరం కాషాయ కండువా కప్పుకోగానే కేసులు లేకుండా కుళ్లు రాజకీయాలు చేస్తారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వివరీతంగా పెరిగాయన్నారు. నిత్యావసర ధరలు పెంచుతూ పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. కార్పొరేట్లకు 10 శాతం రాయితీలు ఇస్తూ పన్ను రద్దును చేస్తున్నారన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ప్రశ్నించే నాయకులపైన, సామాజిక సంఘాల పైన, పత్రిక విలేకరుల పైన, మహిళలపైన దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. ఇప్పటికైనా బీజేపీని ఓడించే దిశగా ప్రజలందరూ చైతన్యంతో ముందు సాగా లని సూచించారు. నేడు ఇందిరా పార్కు దగ్గర జరగ బోయే ప్రజా చైతన్య యాత్ర ముగింపు సభలో ముషీరా బాద్ నియోజకవర్గ ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ర్యాలీలో సీపీఐ(ఎం) నగర కమిటీ సభ్యులు ఎన్.మారన్న, ముషీరాబాద్ నియోజకవర్గ కార్య వర్గ సభ్యులు ఎ.శ్రీరాములు, ఆర్ఈ బాబు, పి.విమల, కమిటీ సభ్యులు కె.రమేష్, ఏఏకె పాషా, ఏ.పద్మ, నర్సింగరావు, ఎల్లయ్య, సిరాజుదిన్, సైదులు, పుల్లారావు, కృష్ణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్

డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలనీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల సమీపించక ముందే నోటిఫికేషన్ విడుదల చేసి ఎగ్జామ్‌కు 6 నుంచి 8 నెలల గడువు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆరు నెలలకోసారి టెట్ నోటిఫికే షన్ నిర్వహించాలన్నారు. నోటిఫికేషన్ లేక చాలా నెలలు అవుతున్నా ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని చెప్పి ఇప్పటివరకు వాటిని అభివృద్ధి పథంలో పెట్టకపోవడం టీచర్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠ శాలల్లో టీచర్లు లేక వెలవెలబోతున్నా ఎవరూ పట్టించుకో వడం లేదన్నారు. నిరుద్యోగులు బీఈడీ, డీఈడీలు చేసి ఉద్యోగాలు రాక పెళ్లిళ్లు చేసుకోకుండా నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఒకవైపు నోటిఫికేషన్లు వేసిన గ్రూప్ వన్ అసిస్టెంట్ ఇంజినీరింగ్ పోస్టులలో అవకతవకలతో నిరుద్యోగుల ప్రాణాలను బలి తీసుకో వాల్సి వచ్చిందనీ, నోటిఫికేషన్ సజావుగా జరుగుతుందో లేదో అని ఆలోచన ఒకవైపు ఎన్నికలలోపు నోటిఫికేషన్ భర్తీ చేస్తారా లేదా అని నిరుద్యోగులు దిగ్భ్రాంతిలో ఉన్నా రని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసు కుంటూ నోటిఫికేషన్‌లకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

కింగ్ కోఠి జిల్లా హాస్పిటల్‌ను సందర్శించిన లక్ష్య అసెస్మెంట్ బృందం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సూచన మేరకు లక్ష్య అసెస్మెంట్ టీమ్ మంగళవారం కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించింది. కేరళకు చెందిన డా.స్వాతి లక్ష్మి, నాగాలాండ్‌కు చెందిన డా.ఛావాయ్ న్యూమామ్ లా ఆస్పత్రిలోని మెటర్నిటీ, చైల్డ్ వార్డులను సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్ర నాథ్, ఆర్ఎంఓ డాక్టర్ సాధన, గైనిక్ హెచ్ఓడీ డాక్టర్ జలజతో కలిసి పరిశీలిం చారు. ఈ వార్డుల్లో తల్లులకు, పసిపిల్లలకు అందుతున్న వైద్య సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత వంటి విషయాలపై లక్ష్య టీం పరిశీలించింది. ఈ టీమ్ హాస్పిటల్లోని అన్ని విషయాలను రికార్డులను పరిశీలించింది. కింగ్ కోఠి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఇప్పటికే ఎన్నో ప్రత్యేకతలు, సౌకర్యాల్లో రాష్ట్రంలో ఉన్న జిల్లా హాస్పిటల్స్‌లో ప్రథమ స్థానంలో ఒకటిగా కింగ్ కోఠి ప్రభుత్వ హాస్పిటల్‌కు గుర్తింపు దక్కిన విషయం తెలిసిందే. లక్ష్య టీం ఇక్కడి సౌకర్యాలు బాగున్నాయని కితాబిచ్చింది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ రజీయ, షాహిదా, స్టాఫ్ నర్సులు, తదితరులు పాల్గొన్నారుస్యత్వంపై అనర్హత వేటు వేయడాన్ని వ్యతిరేకిస్తూ, నియంతృత్వ పోకడలకు పూనుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియజేస్తూ ఓయూలో మంగళవారం న్యాయ కళశాల ఎదుట వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా చెరకు సుధాకర్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, బాలలక్ష్మీ, లా డీన్ విద్యార్థి నాయకులు మద్దతు తెలిపారు.

అవార్డుకు ఎంపికైన చిల్కమర్రి

- **సర్పంచ్ కంటే మాధవిశ్రీశైలంకు అవార్డు అందజేసిన కలెక్టర్, విద్యాశాఖ మంత్రి**

నవతెలంగాణ-షాద్‌నగర్



చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంలో జిల్లా స్థాయి ద్వితీయ అవార్డుకు ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామం ఎంపికైంది. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్ కలిసి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని అన్నారు. గ్రామ పంచాయతీలను మరింత ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ అవార్డులు అందజేస్తుందన్నారు. ఉత్తమ జిల్లా అవార్డులు పొందిన గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల నిధులు అందజేస్తామని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రతీ గ్రామ పంచాయతీకి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గ్రామాల అభివృద్ధే ఎజెండాగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం సర్పంచ్ కంటే మాధవి శ్రీశైలం మాట్లాడుతూ అవార్డు తమ గ్రామానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. జిల్లా స్థాయి అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిద్దేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అనిత రెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కాలే యాదయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్, జడ్పీటీసీ వెంకట్ రామ్ రెడ్డి, డీపీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్, ఎంపీఓ కల్యాణి,గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభికృద్ధికి కృషి

జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-కేశంపేట



గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గ్రంథాలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కేశంపేట మండల కేంద్రంతోపాటు నిర్ధవెల్లి, వేముల్ నర్వ గ్రామాలలో గ్రంథాలయాలు ఉన్నాయని తెలిపారు. మండలంలో ఆరు గ్రామాలలో ప్రాంతీయ గ్రంథాలయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రతి పాఠకుడు ప్రతిరోజూ గ్రంథాలయాన్ని సందర్శించి తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.గ్రంథాలయాలతో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలసాని వెంకటరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ అధికారి శ్రీనివాస్, గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.

ఇర్విన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయం



జిల్లా విద్యా అధికారి సుసింధర్ రావు

నవతెలంగాణ-మాడ్గుల

ఇర్విన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యా అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు అభినందించారు. మంగళవారంం పాఠశాలలో కేంద్రీయ ఉపకార వేతనానికి ఎన్నికైనా 21 మంది విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇర్విన్ మండలంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరచడమే కాకుండా జిల్లాలో ఎక్కడ ఎలాంటి పోటీ పరీక్షలు జరిగిన ప్రతిభ కనబరచడం అదేవిధంగా నైతిక విలువలు, లైఫ్ స్కిల్స్, సైన్స్, మ్యాథమెటిక్స్ వంటి వాటిలలో రాణించడం గర్వనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. కేంద్రీయ ఉపకార వేతనాలకు 21 మంది విద్యార్థులు ఎంపికైన జిల్లాలోనే మొట్ట మొదటి పాఠశాల అన్నారు. జిల్లా ఉత్తమ 5 పాఠశాలలో ఇర్విన్ ఒకటి అని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల అకాడమిక్ అచీవ్మెంట్స్ సాధించిన విజయాలు వివరించారు. అనంతరం విద్యార్థులను మెడల్స్ జ్ఞాపికలతో సన్మానించారు. ఉపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల తరపున విద్యార్థులు పాల్గొన్న సైన్స్ కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ పుష్పలత జంగయ్య యాదవ్, ఎంపీటీసీ కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్య గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ గుండె వెంకటేష్ గౌడ్, వార్డు మెంబర్స్ పగిడాల శ్రీశైలం, భూపేష్ చారి విద్యార్థులు పాల్గొన్నారు.